

# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 30 సెప్టెంబర్ 2025
















# స్వర్ణరథంపై దేవదేవుడు






**తిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజన బృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు.స్వర్ణరథోత్సవాన్ని దర్శించడం వల్ల– లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం.స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈవో  అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, సీఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### విజయవంతంగా శ్రీవారి గరుడవాహన సేవ నిర్వహణపై

# సీఎం చంద్రబాబు అభినందనలు



**తిరుమల, మేజర్ న్యూస్:** అత్యంత విశిష్టమైన తిరుమల శ్రీవారి గరుడ వాహన సేవను అద్భుతంగా నిర్వహించినందుకు టీటీడీ, జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ల ద్వారా స్పందించిన ముఖ్యమంత్రి, ఈ పవిత్ర గరుడ వాహన సేవలో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి తరలివచ్చిన 3 లక్షల మందికిపైగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి వారికి అపూర్వమైన అనుభూతిని అందించినం దుకు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన టీటీడీ పాలకమండలి, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, జిల్లా అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.అలాగే, తిరుమల కొండ పవిత్రతను కాపాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తి పరవశంతో పాల్గొని తరించిన భక్త కోటికి ధన్యవాదాలు తెలిపారు.

# శభాష్ డాక్టర్ మోహన్ వేలు..

**తవణంపల్లె ప్రజల మనసు గెలుచుకున్న వైద్యుడు డాక్టర్ టి.ఎస్. మోహన్ వేలు**



**తవణంపల్లె, మేజర్‌న్యూస్:** తవణంపల్లె ప్రజారోగ్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి.ఎస్. మోహన్ వేలు పేరు ప్రతి ఇంటిలో వినిపిస్తోంది. వైద్య వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా ప్రజా సేవగా భావిస్తూ, 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా తన పనితీరుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న ఆయనను చూసి స్థానికులు గర్వపడుతున్నారు. డాక్టర్ మోహన్ వేలు ప్రజలతో కలిసిమెలిసి మెలుగుతూ, బాధితులను తనవారిలా చూసుకోవడం ఆయన వైద్య సేవల ప్రత్యేకత. చిన్న వ్యాధి నుండి పెద్ద సమస్య వరకు వచ్చే ప్రతి రోగిని శ్రద్ధగా పరీక్షించి, సరైన మార్గదర్శనం ఇస్తారు. డాక్టర్ మోహన్ వేలు విధులు స్వీకరించిన తర్వాత తవణంపల్లె ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి కొత్త ఉత్సాహం వచ్చింది. ఆయన పర్యవేక్షణలో సిబ్బంది మరింత క్రమశిక్షణతో పని చేస్తున్నారు. గర్భిణీలకు ప్రత్యేక శ్రద్ధ, వృద్ధులకు తగిన వైద్య సహాయం, పిల్లల టీకాల కార్యక్రమంలో చురుకైన పాత్ర ఆయన వైద్య కేంద్రాన్ని ప్రజలకు చేరువ చేసింది. ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడమే కాకుండా, సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడాలని ఆయన కృషి చేస్తున్నారు. గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, పాఠశాలల్లో పిల్లలకు ఆరోగ్య సూత్రాలు చెప్పడం, శుభ్రతపై అవగాహన కల్పించడం ద్వారా సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉండేలా శ్రమిస్తున్నారు. ప్రజలు డాక్టర్ మోహన్ వేలుని కేవలం వైద్యుడిగా కాకుండా, ఒక కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నారు. ప్రజల ప్రశంసలతో పాటు అధికారులు కూడా ఆయన పనితీరును అభినందిస్తున్నారు. క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధత కలిగిన వైద్యుడిగా డాక్టర్ మోహన్ వేలు పేరు ప్రఖ్యాతులు పొందారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ, తన సేవా దృక్పథంతో అందరినీ ఆకట్టుకుంటున్నారు. తవణంపల్లె ప్రజలు ఒక మాటలో చెబుతున్నారు "శభాష్ డాక్టర్ మోహన్ వేలు... మీరు మా ఊరి గర్వకారణం."

# జీఎస్టీ 2.0 గురించి అవగాహన ర్యాలీ




**నగరి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 అనగా సూపర్ జీఎస్టీ సూపర్ సూపర్ సేవింగ్స్, యొక్క ప్రతిఫలము సామాన్య ప్రజల వరకు అందించే విధంగా ముఖ్య మంత్రి మరియు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, మున్సిపల్ కమిషనర్ కృష్ణా రెడ్డి మరియు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టీ చిత్తూరు, పూర్ణం ఆధ్వర్యంలో, మున్సిపల్ ఆఫీసు నందు వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తో సమావేశము నిర్వహించడం జరిగినది. సదరు సమావేశం అనంతరం, మునిసిపల్ కార్యలయం నుండి ఓంశక్తి గుడి వరకు గల ప్రధాన రహదారి యందు ర్యాలీ నిర్వహించి, తదుపరి ఓంశక్తి గుడి వద్ద, మానవహారమును చేపటట్టడం జరిగినది. సదరు కార్యక్రమమును ఉద్దేశించి, మున్సిపల్ కమిషనర్ శ్రీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వ్యాపారవేత్తలు తగ్గిన జీఎస్టీ ని బోర్డు రూపంలో గానీ, పోస్టర్ రూపంలో గానీ యందు జీనీ తమ షాపు యందు ప్రదర్శించవలసినదిగా సూచించారు. సదరు సమావేశమును ఉద్దేశించి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, జీఎస్టీ పూర్ణం మాట్లాడుతూ ఎవరైనా వ్యాపారవేత్తలకు గాని ప్రజలకు గాని జీఎస్టీ మీద ఎటువంటి సందేహాలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ 1100 మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ 1195 ద్వారా అవగాహన మరియు ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేశారు. ఇందులో పురపాలక సిబ్బంది, నగరి పట్టణ వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లు, మెప్మా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐపై చర్యలు తీసుకోండి..

**ప్రభుత్వానికి బాధితుడి వేడుకోలు**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** పాతకక్షలను మనసులో పెట్టుకుని తనపై విచక్షణారహితంగా లాటితో దాడి చేసిన శ్రీకాళహస్తి వన్ టౌన్ సిఐ గోపిపై తగిన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తికి చెందిన బిజెపి యువమోర్చా నాయకుడు భరత్ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి తన ఒంటిపై సిఐ కొట్టిన గాయాలను చూపి మాట్లాడారు. శనివారం రాత్రి ఒక హోటల్ వద్ద వైసిపి పార్టీకి చెందిన ఏడుగురు వ్యక్తులతో చిన్న గొడవ జరిగింది. వారందరూ కలిసి తనను కొట్టడం జరిగిందన్నారు.దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి తాను వెళ్ళగా,తనకు సంబంధించిన వ్యక్తులను అందరినీ సిఐ గోపి బయటకు పంపేశారన్నారు. ఏం జరిగిందో అడగకుండా, తాను చెప్పేది వినే పరిస్థితిలో లేకుండా తనను విచక్షణ రహితంగా లాటి విరిగే వరకు కొట్టడం జరిగిందన్నారు.అతను వైసిపి నాయకుల పై ఉన్న అభిమానంతో తనపై కక్ష సాధించడం దుర్మార్గమన్నారు.వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించి సిఐపై శాఖాపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# రాబోయే రోజుల్లో కుప్పం రాష్ట్రానికే ఆదర్శం..

**- కుప్పం మున్సిపాలిటీలో కౌన్సిల్ మీటింగ్**
**- పట్టణ అభివృద్ధి, శుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి వంటి ప్రధాన అంశాల పై సమగ్ర చర్చ**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణం రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.కుప్పం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీ కంచర్ల శ్రీకాంత్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ , పీఎంకే హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, శుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా వంటి ప్రధాన అంశాల పై సమగ్ర చర్చ జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దూరదృష్టి, అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావంతో కుప్పం మున్సిపాలిటీని ఆధునిక మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని నాయకులు పేర్కొన్నారు. ప్రజల కోసం ఆధునిక సౌకర్యాలతో కూడిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసి త్వరితగతిన అమలు చేయడానికి చర్యలు చేపడతామని వారు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ "సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కుప్పం పట్టణం రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుంది. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటాము" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## జాషువా సాహిత్యాన్ని నేటి తరానికి పరిచయం చేయాలి..

**తులసినాథం నాయుడు**

**పలమనేరు, మేజర్ న్యూస్:** గుర్రం జాషువా సాహిత్యాన్ని నేటి తరా నికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి. తులసినాథం నాయుడు అన్నారు. కళామందిరంలో గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు కంటే కవి గొప్పవాడని చాటిన ధీశాలి కవి కోకిల గుర్రం జాషువా అన్నారు. విశ్వనరుడిగా, నవయుగ కవి చక్రవర్తిగా కీర్తి గడించిన జాషువాను భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించిందన్నారు. చిత్కారాలు పొందిన చోటనే సత్కారాలు పొందే స్థాయికి ఎదగాలన్న స్ఫూర్తిని నేటి యువత జాషువా జీవితం నుండి పొందాలన్నారు. ఆయన రచనలు గబ్బిలం, ఫిరదౌసి, నేతాజీ, బాపూజీ, శిశువు, క్రీస్తు చరిత్ర,నాకథ, తెలుగు తల్లి, భీష్ముడు, ముంతాజ్ మహల్, కాందిశీకుడు మొదలైనవి బాగా ప్రాచుర్యం పొందాయన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గంగవరం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాషకు, సాహిత్యానికి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు,పుష్ప లు చేస్తున్న సేవ ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో దామోదరం నాయుడు, చంద్రశేఖరయ్య, కుమారి,భార్గవి,సాహిత్య,రూప, జమున, మహావిష్ణు,సహ్ కార్యదర్శి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఏర్పేడు కలుజు కాలువ పనులు



**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం ఏర్పేడు చెరువు కలుజు కాలువ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఏర్పేడు లో గాండ్లవీధి వద్ద నుంచి టిడిపి మహిళా నాయకురాలు గాలి కృష్ణవేణి ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. సోమవారం నాడు ఏర్పేడు యూనియన్ బ్యాంకు వద్ద వరకు పనులు చేపట్టారు. సర్పంచులు సంఘం అధ్యక్షుడు నల్లపాల్యం శివయ్య , పంచాయతీ కార్యదర్శులు గాలి కృష్ణవేణితో కలిసి పనులు పర్యవేక్షించారు . ప్రస్తుతం వర్షాకాలం వస్తుండడంతో చెరువులు నిండితే గ్రామం మీదకు కలుజు నీరు వెళ్లకుండా కలుజు కాలువ మరింత వెడల్పు ,లోతు చేస్తూ పనులు చేస్తుండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## పవన్ కళ్యాణ్ త్వర్వగా కోలుకోవాలి..

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసైనికులతో కలిసి కొబ్బరి కాయలు సోమవారం మధ్యాహ్నం కొట్టారు. పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్ తో గత ఐదు రోజులుగా బాధపడుతుండటంతో శ్రీవారికి ఎమ్మెల్యే నేతృత్వంలో జనసైనికులు మొక్కులు చెల్లించుకున్నారు. పవన్ కళ్యాణ్ త్వరగా కొలుకుని ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో యధాతథంగా పాల్గొనే శక్తి ఆయనకు ఇవ్వాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఓజి సినిమా సూపర్ సక్సెస్ అయ్యిందని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారని ఆయన తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి, ఆ పార్టీ నాయకులు బండ్ల లక్ష్మీపతి, హరిశంకర్, కెఎంకే లోకేష్, దినేష్ జైన్, ఆముదాల వెంకటేష్, రమేష్ నాయుడు, బాలిశెట్టి కిషోర్, గంగమ్మ గుడి పాలకమండలి సభ్యులు మాధవీలత, రుద్ర కిషోర్, చందు, కిషోర్, మునస్వామి, కొండా రాజమోహన్, సుమన్, శిరీషా, రాధ పాల్గొన్నారు.



## తూర్పువీధిలో పోషణ మాసోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** పోషణ మాసోత్సవంలో భాగంగా తూర్పువీధి అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సూపర్ వైజర్ సుజన మాట్లాడుతూ పూర్వా ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పోషకాహారం ప్రాధాన్యతపై విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ పద్మశ్రీ వివరించారు, అనంతరం తల్లులకు పోషకా హారం మీద వంటల పోటీ నిర్వహించి టా టా ట్రస్ట్ ద్వారా విజేతలు ఐదు మందికి బహుమతులు ఇవ్వడమైనది. బహుమతులు పొందినవారు మొదటి బహుమతి పి కీర్తి, రెండవ బహుమతి డి కల్పన, మూడవ బహుమతి విమల, నాలుగవ విజేత శాంతి, ఐదువ విజేత కె పుష్ప లకు ఇవ్వడమైనది. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సాజీద, బి లక్ష్మి,ఆయా వి భవాని, ఆశలు. ఆరోగ్య సిబ్బంది బాలింతలు. గర్భవతులు పాల్గొన్నారు.

## వాకాడు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని రెండవ సచివాలయంను సోమవారం ఎంపీడీవో సాయిప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఆయన సచివాలయంలోని b పలు రికార్డులను పరిశీలించారు, సచివాలయంలో పని చేస్తున్న సిబ్బంది మూమెంట్ రిజిస్టర్‌లో ఎవరు ఎక్కడికి వెళ్లినా రాసి వెళ్లాలన్నారు, లేనియెడల షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు, ప్రజలకు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలకు పార్టీ ఎపుడూ అండగా ఉంటుంది - మేరుగ



**గూడూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి వెన్నుముక లాంటి పార్టీ కార్యకర్తలను కాపాడుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ కరపత్రాలు ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఆలోచన నుంచి ఆవిష్కృతమయిందే డిజిటల్ బుక్ అన్నారు. డిజిటల్ బుక్‌కు సంబంధించి క్యూఆర్ కోడ్ స్కానర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, పలగాటి సంపత్‌రెడ్డి, నందవరం సుబ్బారావు, లాయర్ రాఘవరెడ్డి, పట్టణాధ్యక్షులు బొమిడి శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్తపాళెంలో పౌర హక్కుల దినోత్సవం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కలవకొండ పంచాయతీ బెస్తపాళెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు చట్టాలపై అవగామన కల్పించారు. గ్రామాల్లో అంతర్గత కలహాలను సమారస్య పూర్వకంగా పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు సూచించారు. అదే విధంగా గ్రామస్తుల నుంచి సమస్యలను స్వీకరించి పరిష్కారంపై చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు, పోలీసులు పాల్గొన్నారు.

## రహదారి ఆక్రమణ తొలగించిన రెవెన్యూ అధికారులు



**పెనుమూరు మేజర్‌న్యూస్:** పంట పొలాలకు వెళ్లే బండి రహదారి ఆక్రమణపై పెనుమూరు తాసిల్దార్ శ్రావణ్ కుమార్ చర్యలు చేపట్టారు. సోమవారం మండలంలోని సాతంబాకం గ్రామం ఎస్ రామాపురం హరిజనవాడ గ్రామానికి చెందిన సురేష్ అను వ్యక్తికి గల రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వేనెంబర్ 39 నందు గల డీకేటి భూమికి దారి లేదని చిత్తూరు కలెక్టరేట్ నందు గ్రీవెన్స్ డే జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన అర్జీ మేరకు సోమవారం తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్సై వెంకట నరసింహులతో రహదారి ఆక్రమణకు గురైన భూముల వద్దకు వెళ్లి విచారించారు. సదరు భూమికి గ్రామపటం నందు గల బండి దారులను గుర్తించారు. సదరు దారులు ప్రస్తుతం చుట్టు పక్కల పొలాల వారి అధీనంలో గుర్తించగా, వాటి నందు కొన్ని మామిడి చెట్లు, పైపులు మొదలగువు కలవు. కావున పక్క పొలందారులకి 3 రోజులు సమయం ఇచ్చి వాటి తొలగించి గ్రామపటం మేరకు దారులు వదలవలసిందిగా అర్జీదారుల సమక్షంలో తెలుపడమైనది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ 2.0 ఫలాలు ప్రజలందరికీ అందించాలి: మున్సిపల్ కమిషనర్



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 ఫలాలు ప్రజలందరికీ అందించాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సూపర్ జివిఎస్టి,సూపర్ సేవింగ్స్ పై నాయుడుపేట పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ షేక్ ఫజులుల్లా తహసిల్దార్ రాజేంద్ర, కమర్షియల్ టాక్స్ అధికారులు రమణయ్య ప్రవీణ్ కుమార్ లు సూపర్ జిఎస్టి 2.0 అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వలన 90శాతం వస్తువులు ధరలు తగ్గి ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు.ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు.జీఎస్టీ 2.0 వలన తగ్గిన ధరల వివరాలను ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జీఎస్టీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ, మున్సిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పి4 తోనే పేదల బతుకులు వెలుగులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పి4 ద్వారా పేదల బతుకులలో వెలుగులు రాష్ట్ర ప్రభుత్వం నింపుతోందని డిఆర్డిఏ పిడి శోభన్ బాబు అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీలోని చైతన్యపురంలో పి.సతీష్, పి.సుకన్య దంపతులు నివసిస్తున్నారు. అయితే సతీష్ వృత్తి రీత్యా డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో రెండు కాళ్లు, రెండు చేతులు తీవ్రంగా పక్షవాతం వచ్చింది. ఆరోగ్య సమస్య తలెత్తడంతో హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 20 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. జీవనం సాగించడానికి వీలు లేని పరిస్థితిలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కు వారి కుటుంబ పరిస్థితిని వివరించారు. ఈ విషయంపై కలెక్టర్ డిఆర్డిఏ పిడి శోభన్ బాబుతో మాట్లాడారు. ఆయన స్పందించి బాధిత కుటుంబ సభ్యులకు సహాయం అందించాలని రాస్ స్వచ్ఛంద సంస్థను కోరారు. ఏపీ ప్రభుత్వం పేదలు బతుకుల్లో వెలుగు నింపాలనే ఉద్దేశంతో కొత్తగా చేపట్టిన బంగారు కుటుంబాల క్రింద కలెక్టర్ సూచనల మేరకు వారి దంపతులకు రాస్ సంస్థ ద్వారా కొత్త ఆటోను సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ బాధిత కుటుంబానికి ఆటో తాళాలు అందజేశారు. రాస్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటరత్నం, పొదుపు సంఘాల సంచాలకులు వి నాగరాజు పాల్గొన్నారు.

## ముట్టెంబాక గ్రామంలో సివిల్ రైట్స్ డే



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముట్టెంబాక గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీడీఓ సాయి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలోని స్వేచ్ఛ, సమానత్వం, హక్కులపై అవగాహన కల్పించారు. గ్రామంలోని ఎన్నో సమస్యలు ఉంటాయని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు, గ్రామంలోని ఎలాంటి రెవిన్యూ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. అలాగే ముట్టెంబాక చెరువు సంబంధించి కలజును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంఈఓ నసీం అలి, వీఆర్వో హరిబాబు, ఏపీఓ విజయ, ఐసిడిఎస్ సూపర్వైజర్ బుజ్జమ్మ, అంగన్వాడి వర్కర్స్,వివిధ శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉడతావారిపాళెంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేణుకమ్మ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఉడతావారిపాళెం ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆరోగ్య రక్షణ కొరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పథకం కార్యక్రమంలో వల్లిపేడు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ దినేష్ మహిళలు బాలింతలు గర్భవతులు ఆరోగ్య రక్షణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి గ్రామంలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు రక్తహీనత తల్లి శిశు సంరక్షణ నుంచి పౌష్టికా ఆహారం పరిశుభ్రత జీవన శైలి విధానం ఆరోగ్యపరంగా ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలి సంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ లో భాగంగా రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ థైరాయిడ్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయం క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలనకు ప్రత్యేక అవగాహన కల్పించడం విశేషం. ప్రతి కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు సహాయకులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ సౌత్ జోన్ కబడ్డీ జట్టు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం బెలగావిలోని రాణి చెన్నమ్మ యూనివర్సిటీలో వచ్చేనెల 4వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ సౌత్ జోన్ కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు ఎస్వీయూ జట్టు ఎంపిక చేశారు. ఈ మేరకు ఎంపికైన జట్టుకు వర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం శివశంకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ పి భాస్కర్‌రెడ్డి సోమవారం ఎంపికైన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ గోవర్ధన్ పాల్గొన్నారు.



## ప్రతి అర్జీని పరిష్కరించాలి -కడపిడి



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కడ పిడి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గానికి సంబంధించి వివిధ సమస్యల గాను 19 అర్జీలు సమర్పించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపినట్లు పిడి తెలిపారు. ప్రజలు అర్జీల రూపంలో ఇచ్చిన సమస్యలు పరిష్కారం కాకపోతే ఎందుకు పరిష్కారం కాలేదన్నది అర్జీదారులకు తెలియజేయాలని పి.డి స్పష్టం చేశారు.

## 8 మంది వ్యక్తులపై బైండ్ ఓవర్ కేసు

**పెనుమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ అధికారుల ముందరే ఆత్మహత్య చేసుకుంటామంటూ బెదిరింపులకు పాల్పడిన ఎనిమిది మంది వ్యక్తులపై బైండోవర్ నమోదు చేయడం జరిగిందని పెనుమూరు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం పెనుమూరు మండలం ఎస్ రామాపురం గ్రామానికి చెందిన నదియ భర్త సురేష్ లు చిత్తూరు కలెక్టరు కార్యాలయం ఎదుట తన భూమికి దారి చూపించాలని, లేకుంటే తాను ఆత్మహత్య చేసుకుంటానని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనుమూరు తాహశీల్దారు వివాదంలో వున్న భూమిని సర్వే చేయుటకు సిబ్బందితో సహా వెళ్ళగా అక్కడకు రామాపురం గ్రామానికి చెందిన 8 మంది వ్యక్తులు వచ్చి వివాదంలో వున్న భూమి విషయంలో తమకు అనుకూలంగానే చేయాలని లేనిచో తాహశీల్దారు ఎదుటే ఆత్మహత్య చేసుకుంటామని తాము ముందస్తుగా క్యానులో పెట్రోల్ తెచ్చుకొని తహసిల్దార్ ను బెదిరించడం జరిగినది. ప్రభుత్వ అధికారిని తనకు అనుకూలంగా పనులు చేయాలని బెరించుట చట్టరీత్యా నేరం కాబట్టి సదరు 8 మంది వ్యక్తులను పెనుమూరు తాహశీల్దారు పవన్ కుమార్ ఎదుట మంచి నడవడిక కలిగి వుండుట కొరకు బైండ్ ఓవర్ చేయడమైనది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## రైతులకు ప్రకృతి వ్యవసాయంపై కల్పించాలి



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో సోమవారం ఏఎంసీ చైర్మన్ జీఎం రాజు ఆధ్వర్యంలో మహిళా మండలి సమావేశ భవనంలో అధికారులు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై మరింత లోతుగా అవగాహన కల్పించి వారిని ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపే విధంగా అవగాహన కల్పించాలని జి.ఎం రాజు తెలిపారు. ముఖ్యంగా మహిళా మండలి ప్రతినిధులు రైతులకు దగ్గరగా ఉంటారు కాబట్టి వారికి అవగాహన కల్పించి ఈ ప్రకృతి వ్యవసాయంలో రాబడిని వారికి తెలియపరుస్తూ ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయాన్ని చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గుడిపల్లి ప్రాంతం వ్యవసాయానికి పెట్టింది పేరుగా అన్ని పంటలకు అనుకూలమైన భూములు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తూ ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేసి మండలాన్ని ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దే బాధ్యత మనమందరు కూడా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అమృతవల్లి, రాజ్యలక్ష్మి, ఏపిఎం గ్రిటా, ఏఎంసి డైరెక్టర్లు భానుమూర్తి, ఉదయ్ ,గోపి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

**చైర్మన్‌గా మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణం**

**సభ్యులుగా 11మంది చేత ప్రమాణం చేయించిన దేవాదాయ శాఖ అధికారులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత అయిన మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు కొత్త పాలకమండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా నియమితులయ్యారు. అదేవిధంగా మరో 11 మంది సభ్యులను పాలక మండలిలో భాగస్వాములుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వీరి ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. ఎండోమెంట్ శాఖ అధికారులు చైర్మన్‌గా మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులుగా ఆర్.వెంకట ముని, ఎం.గోపీనాథ్, కే.దుర్గా, డి.మునిరత్నమ్మ, పి.పాపమ్మ, జి.దేవి, ఎం.గోపాల్ రెడ్డి, యు.భారతి, ఎం.యోగానంద, బి.వి.స్వప్న, ఎక్స్-అఫీషియో సభ్యురాలిగా పి.పద్మావతి ప్రమాణం చేశారు. పలువులు కూటమి నాయకులు నూతన పాలక మండలి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు స్థానిక టీడీపీ బిజెపి జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నేడు వైయస్సార్సీపి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ

**కెలవి ఆర్ముగం**



**తడ, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి వెన్నుముక లాంటి పార్టీ కార్యకర్తలను కాపాడుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన నుంచి ఆవిష్కృతమయిన డిజిటల్ బుక్‌కు సంబంధించి స్కానర్‌ను నేడు మంగళవారం సాయంత్రం 3.30 గంటలకు తడ పున్నమి రెస్టారెంట్ నందు వైఎస్ఆర్సిపి తడ సర్పంచ్, మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం ఆవిష్కరించమన్నారు. మాజీ ఎమ్మెల్యే, సూళ్లూరుపేట నియోజకవర్గం పరిశీలకులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు ఈ డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరించనున్నారు. నియోజకవర్గంలోని తడ మండలంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తకు జరిగిన అన్యాయానికి న్యాయబద్ధమైన సమాధానం జగన్ 2.0జరగనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ప్రాధాన్యతను సంతరించుకుంది. కావున తడ మండలంలోని వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులకు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలకు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తడ సర్పంచ్, మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం కోరారు.



# సరస్వతిదేవిగా రాజరాజేశ్వరి దేవి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారండిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న రాజరాజేశ్వరీ దేవి ఎనిమిదవరోజు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదే రీతిలో జిటికండిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్న మూలస్థానమ్మ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

# జ్ఞాన ప్రదాయిని సరస్వతి దేవి అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారి దర్శనం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం, నింద్ర మండలం, కూనమరాజుపాళెంలో వున్న మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో గత 8 రోజుల నుండి అత్యంత వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం అమ్మవారు చదవవుల తల్లి సరస్వతీ మాతగా అలంకరించారు. అమ్మవారు చేతిలో వీణను ధరించి, మెడలో పద్మాక్ష మాలను ధరించి భక్తులకు అభయమిస్తుంది. ఆలయ అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్య సరస్వతీ దేవి మూలమంత్రముతో శాస్త్రోక్తంగా హోమం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో గీతామందిర ఆశ్రమ పీఠాధిపతి పుండరీక వరదానంద స్వామి పాల్గొన్నారు. అనంతరం కుంకుమార్చనలు చేపట్టారు. ఆమెను పూజించిన జ్ఞానము, భక్తి, ధైర్యం ప్రసాదిస్తుందని తెలిపారు. పిల్లలకు అక్షరాభ్యాసం కూడా నిర్వహించారు. అనంతరం కర్పూర నీరాజనాలు సమర్పించి తీర్థప్రసాదాలు వితరణ చేశారు.



## ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ సౌజన్యంతో
# మెగా ఉచిత గుండె పరీక్ష శిబిరం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచ హృదయ దినోత్సవం 2025 సందర్భంగా ఆస్టర్ నారాయ





ణాద్రి హాస్పిటల్, వినాయక సాగర్ వాకర్స్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండెపరీక్ష శిబిరంను వినాయక సాగర్ పార్క్, తిరుపతిలో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో 280 మంది లబ్ధిదారులు పాల్గొని, ఇసిజి, 2డీఎకో, లిపిడ్ ప్రొఫైల్, ఆర్.బి.ఎస్ (రాండమ్ బ్లడ్ షుగర్), వైటల్స్ (హైట్, వెయిట్, బిపి) వంటి పరీక్షలతో పాటు నిపుణులైన హృదయ వైద్యుల ద్వారా ప్రత్యేక సంప్రదింపులు పొందారు. తిరుపతి ఎమ్మెల్యే అరని శ్రీనివాసులు మాట్లాడుతూ హృదయ సంబంధిత వ్యాధులపై ప్రజలలో అవగాహన పెంపొందించడం సమాజ ఆరోగ్యానికి చాలా అవసరమని, ఇలాంటి శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. చైర్మన్, ఏపీ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్. డా.పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్య సంస్థల పాత్ర కీలకమని, ఈ శిబిరం ద్వారా ప్రజలకు ఉచిత సేవలు అందించడం ప్రశంసనీయమని అభినందించారు. డా.బాలకృష్ణ నాయక్, తిరుపతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కలిసి పనిచేస్తే హృదయ వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ జనసేన పార్టీ నాయకుడు, రీజినల్ కౌన్సిలర్, వాకర్స్ ఇంటర్నేషనల్ ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రజలు శ్రద్ధ చూపించాలని, ఇలాంటి శిబిరాలను తరచుగా నిర్వహించాలని కోరారు. డా.సునంద కుమార్ రెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్) ఈ శిబిరం ద్వారా ప్రజలకు అవగాహన పెరిగి, ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడం మా ప్రధాన లక్ష్యమని చెప్పారు. డా. ఎస్.వి.ప్రసాద్ (మేనేజింగ్ డైరెక్టర్) హృదయ వ్యాధుల నిరోధంలో ముందస్తు నిర్ధారణ పరీక్షలు అత్యంత కీలకమన్నారు. డా.పి.ప్రథిమ (చీఫ్ఆఫ్ మెడికల్ సర్వీసెస్) ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడమే ఆసుపత్రి ధ్యేయమని, భవిష్యత్తులో మరిన్ని శిబిరాలను నిర్వహిస్తామన్నారు. డా.పాలెంసుమంత్ రెడ్డి (ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్), డా.అభిషేక్‌కాషా (ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్ట్) ఈ కార్యక్రమంలో 280 మందికి ఉచిత పరీక్షలు వైద్య సంప్రదింపులు అందించడాన్ని ఆసుపత్రి ప్రతినిధులు గర్వంగా ప్రకటించారు.

# హనుమంత, గజవాహనాలపై శ్రీహరి వైభవం

**కన్నుల పండువుగా స్నపన తిరుమంజన సేవ**

**అలరించిన కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**శ్రీవారిపై భక్తితో సారె సమర్పించిన చంద్రగిరి భక్తులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన సోమవారం ఉదయం 7నుంచి 10.30 గంటల వరకు హనుమంత వాహనంపైన, రాత్రి 7 నుంచి 10.30 గంటల వరకు గజ వాహనంపైన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారు కొలువుదీరి గ్రామంలోని వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. హనుమంత, గజవాహన సేవలలో స్వామి వారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. హనుమంత, గజవాహనాలపై విహరించే స్వామిని దర్శించుకుంటే సుఖ సంతోషాలతో పాటు మోక్షం కలుగుతుందన్న నమ్మకంతో భక్తులు తరలివచ్చారు. వేద పాఠశాల పిల్లలు వేదపారాయణం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



**భక్తుల సారె సమర్పణ....** చంద్రగిరి మండలం ఎ.రంగంపేట, కందులవారిపల్లి, చిన్నరామాపురం, రామిరెడ్డిపల్లి, కొటాల, ఐతేపల్లి, అగరాల, ఎం.కొంగరవారిపల్లి, కల్‌రోడ్డుపల్లి, పనబాకం పంచాయతీలకు చెందిన భక్తులు శ్రీవారిపై అపారమైన భక్తితో సారెను తీసుకువచ్చారు. సారె తెచ్చిన భక్తులను గ్రామ శివార్ల నుంచి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాదరంగా స్వాగతం పలికి ఆలయంలో దర్శన ఏర్పాట్లు చేయించారు. అలాగే గజవాహనంకు తిరుపతి రూరల్ మండలం సి.గొల్లపల్లి, మల్లంగుంట, సి.మల్లవరం, గాంధీపురంలలో అందరికీ దగ్గరుండి అల్పాహారం వడ్డించి ప్రతి ఒక్కరికీ స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. హనుమంత, గజవాహనాల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవతా మూర్తుల కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**వైభవంగా వసంతోత్సవాలు....** బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం,సాయంత్రం వేళల్లో వివిధ రకాల వాహనాలపై కొలువుదీరి భక్తులను కటాక్షిస్తూ అలసిన స్వామి, అమ్మవార్లను సంతోష పరుస్తూ, స్వాంతన చేకూర్చడానికి నిర్వహించే వసంతోత్సవాన్ని సోమవారం సాయంత్రం 4గంటల నుంచి వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి తిరుచ్చిపై పురవీధుల్లో ఊరేగిస్తూ చందనం కలిపిన నీళ్లతో మోతదారులు, ఉత్సవాలను నిర్వహించే ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులందరూ చల్లుకు న్నారు. వసంతోత్సవాల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి, లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి రఘునాథరెడ్డి దంపతులు ఉన్నారు.





# అశ్వవాహనంపై మూలస్థాన ఎల్లమ్మ విహారం

**గాయత్రీ దేవిగా మూలస్థాన ఎల్లమ్మ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవరోజు అశ్వ వాహానంపై గాయత్రిదేవిగా భక్తులకు అభయమిచ్చారు. చంద్రగిరికి చెందిన విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ మునిరెడ్డి, పాకాల చంద్రశేఖర్ రెడ్డి ఉభయ దాతలుగా వ్యవహరించి ఆశ్వవాహనానికి కావాల్సిన వస్తు సామాగ్రిని సమకూర్చారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం అమ్మవారికి ప్రధాన అర్చకులు అరుణ సూరి సహా అర్చక బృందంతో కలిసి విశేష పూజలు నిర్వహించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని ఆలయఅలంకార మండపానికి తీసుకువచ్చి సుగంధద్రవ్యాలతో శుభ్ర





పరిచి, పట్టు పీతంబరాలతో అలంకరించి, అశ్వవాహనంపై గాయత్రి దేవి అలంకరణతో అధిరోహించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఈవో మమత, ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోపాల్ రెడ్డి, గోపీనాథ్, వెంకటముని, భారతి, మునిరత్నమ్మ, దుర్గ, పాపమ్మ, దేవి, యోగానంద, సప్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

**నేడు సింహ వాహానం....** చంద్రగిరి పట్టణం గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం సింహ వాహన సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డ్‌చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అమ్మవారు రాజరాజేశ్వరిదేవి అలంకరణతో భక్తులకు కటాక్షించనున్నారు.

**సరస్వతి అలంకరణలో మిట్ట గంగమ్మ ఊరేగింపు...** చంద్రగిరి ద్వారకా నగర్‌లో వెలసిన మిట్టగంగమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు అభయమించారు. ఆలయంలో అర్చకులు సుబ్బు స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు అబిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవవిగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గరుడవాహనంపై అధిష్టించి చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఉభయ దాతలు భక్తులు పాల్గొన్నారు. అలాగే చంద్రగిరిలోని మురళీకృష్ణ దేవాలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. కొత్తపేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నారు. తొండవాడ సమీపంలో ఉన్న ఉగ్రప్రత్యంగిరా దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హెూమాలు నిర్వహిస్తున్నారు. పాత పేటలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.



# పదవీ విరమణ పొందిన హేమనళిని దేవికి ఘనంగా సన్మానం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సమాచార పౌర సంబంధాల శాఖలో 38 ఏళ్ల పాటు ఎస్.





హేమనళినిదేవి, టైపిస్టుగా నిరంతరాయంగా, నిర్విరామంగా అంకితభావంతో సేవలందించినందుకు గాను జిల్లాసమాచార పౌర సంబంధాల అధికారి గురుస్వామిశెట్టి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ భవనంలోని ఏ బ్లాక్ నాలుగవ అంతస్తులోని సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో సోమవారం పదవి విరమణ గావిస్తున్న హేమనళిని దేవి టైపిస్టు సుదీర్ఘ కాలంగా అందించిన



సేవలను స్మరిస్తూ వీడ్కోలు సమా వేశంను సమాచార పౌర సంబంధాల అధికారి గురుస్వామి శెట్టి, డిఐపిఆర్ఓ అనంతపురం బాలకొండయ్య, సహాయ సంచాలకులు, రమేష్ బాబు, ఏపిఆర్ఓ గోపి సమాచార శాఖ తిరుపతి సిబ్బందితో కలిసి నిర్వహించారు. డిఐపిఆర్ఓ మాట్లాడుతూ సమాచార శాఖలో 38 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం చేసిన ఎస్. హేమనళిని దేవి చేసిన సేవలను గుర్తుకు చేస్తూ వారు దీర్ఘకాలం పాటు శాఖలో విధులు నిర్వహించారని, సమర్థవంతమైన సేవా పరంపరలో ఆమె చేసిన కృషి అందరికీ ఆదర్శప్రాయమన్నారు. డిఐపిఆర్ఓ అనంతపురం బాలకొండయ్య మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న హేమనళిని దేవి శాఖలో సుదీర్ఘ సేవాకాలంలో సిబ్బందితో మంచి వాతావరణాన్ని నెలకొల్పడంలో ఆమె పాత్ర విశేషమని కొనియాడారు. నేను కూడా ఆమెతో కలిసి పని చేశానన్నారు. నేను తనతో కలిసి పనిచేసిన కాలంలో ఒక సబార్డినేట్‌గా కాకుండా సొంత మనిషిలాగ చూసుకున్నదని, తోటి సహెూద్యోగులను తన కుటుంబంలోని వ్యక్తులుగా భావించి అందరిని పరామర్శించి వారి బాగోగులను చూసుకు నేదని కార్యాలయాన్ని తన కుటుంబంలా భావించి పనిచేసేదన్నారు. తిరుపతి సహాయ సంచాలకులు పి.రమేష్‌బాబు మాట్లాడుతూ 38ఏళ్ల నిరంతరాయ ప్రయాణంలో ఆమె చేసిన అంకితభావం, కృషి పట్ల తమ కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఆమె అందరి తో ప్రేమానురాగాలు ఆప్యాయతతో మెలుగుతూ ఎంతో ఒత్తిడి ఉన్న ఈ శాఖలో కార్యాలయ సిబ్బందికి ఊరట కలిగించేలా ఆమె ప్రవర్తన ఉండేదన్నారు. డిఎల్‌పిఆర్ఓ మాట్లాడుతూ పదవీ విరమణ గావిస్తున్న హేమనళిని దేవి ఆమె విధుల పట్ల ఎంతో భక్తిశ్రద్ధలతో ఉండేదని, ఆమె వ్యక్తిగతంగా చాలా మంచివారిని, తోటి సిబ్బందితో ఎలాంటి విభేదాలు లేకుండా సుదీర్ఘకాలంగా పనిచేసిన ఏకైక వ్యక్తిని అన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన టైపిస్టు హేమనళిని దేవి మాట్లాడుతూ తాను 1987 సంవత్సరంలో ఈ కార్యాలయంలో టైపిస్టుగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరానని అప్పటినుండి తన విధులను అధికారులు చెప్పిన విధంగా వారి సూచనలు పాటిస్తూ తన వృత్తి ధర్మాన్ని చేశానని తెలిపారు. ఇందుకు సహకరించిన అధికారులకు, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సమాచారశాఖ అధికారులు, సిబ్బంది, హేమనళిని దేవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్ఓ గోపి, ఈశ్వరి, ఏ.విఎస్ ముని ప్రసాద్, గాయత్రి, ఆర్‌జెడి సిబ్బంది మనోజ్ కుమార్, కార్యాలయ సిబ్బంది, హేమనళిని దేవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవిగా గంగమ్మ దర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, హెూమం, సహస్రనామార్చన చేపట్టారు. అనంతరం శ్రీసరస్వతీదేవి అలంకరణలో అమ్మవారిని కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే **కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీసరస్వతీదేవి ఆలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మంగళం రోడ్డులోని బొంతాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శివపార్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండికుర్తి నరసింహులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.







# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన



వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 292 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# రెస్కోలో పారదర్శక పాలన అందిస్తాం

**రూ.32.26 లక్షలు రికవరీకి ఆదేశాలు**

**124 మంది అక్రమ ఉద్యోగులు గుర్తింపు..!**

**రెస్కోకు మళ్లీ పూర్వ వైభవం**

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రెస్కో చైర్మన్ వీజీ ప్రతాప్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రెస్కో సర్వసభ్య సమావేశమును సోమవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో రెస్కో చైర్మన్ ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్‌చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పీఎంకే హుడాచైర్మన్ డాక్టర్ సురేశ్‌బాబు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ రెస్కోకు మళ్లీ పూర్వవైభవం తీసుకువచ్చి పూర్తిస్థాయిలో పారదర్శక పాలన అందిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. రెస్కో పరిధిలో నెలకొన్న అనేక సమస్యలను రైతులు వినియోగదారులు లేవనెత్తారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు నింపేందుకు రాష్ట్రంలో 14 రెస్కోలను స్థాపించగా నేడు కుప్పం రెస్కో మాత్రమే కొనసాగుతుందని ఇలాంటి సంస్థను కాపాడుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. రెస్కో పరిధిలో గతంలో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రస్తుత కమిటీ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునేందుకు నిష్పక్షపాతంగా ముందుకు సాగాలన్నారు. కుప్పం రెస్కోకు మళ్ళీ పూర్వవైభవం తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రెస్కో మాజీచైర్మన్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ రెస్కో చైర్మన్‌గా తాను పనిచేసినప్పుడు ఉద్యోగాలు ఇవ్వలేదని తనను పార్టీ శ్రేణులు విలన్‌గా చూశారని, సంస్థకు అవసరమైన మేరకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలే తప్ప విచ్చలవిడిగా ఉద్యోగాలు ఇస్తే సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. రెస్కో సంస్థను కాపాడుకోవాలని సీఎం చంద్రబాబు తమకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, కుప్పం స్ట్రీట్ లైట్స్ ద్వారా విద్యుత్ వృధా అవుతోందని కరెంటు వృధా చేస్తే సూసైడ్ చేసుకున్నట్లే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. రేస్కో చైర్మన్ వి.జి.ప్రతాప్ మాట్లాడుతూ కుప్పం రెస్కో మనందరి సంస్థ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్, రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రూరల్‌మండల అధ్యక్షుడు రాజగోపాల్, గుడిపల్లి మండల అధ్యక్షులు సుబ్బు, రామకుప్పం మండలం అధ్యక్షులు వెంకటరమణ, జనసేన పార్టీ ఇంచార్జ్ నరేష్, రెస్కో ఎం.డి సోమశేఖర్,వైస్ చైర్మన్ విశ్వనాథ్ నాయుడు, డైరెక్టర్లు తులసీనాథ్, ఆర్ముగం, శివ, మురళి, హరోహరన్, అనసూయ, బసవరాజు, విజయ్‌కుమార్, మునివెంకటప్ప, బాలగంగాధర్, అమీర్ భాష, పి.సతీష్, చలపతి, టీడీపీ నాయకులు, రెస్కో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**- నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. నగర పాలక పరిధిలోని ప్రజలు తమ సమస్యలపై కమిషనరుకు వినతి పత్రాలు సమర్పించి పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీ ఆర్ఎస్‌లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. గతవారం అందిన వినతులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఉద్యోగి మృతి

**- అంత్యక్రియల కోసం 25 వేల ఆర్థిక సాయం చేసిన చైర్మన్**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్న నాగరాజు రెడ్డి ఆదివారం రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందారు. నాగరాజు రెడ్డి అంత్యక్రియల కోసం గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ 25 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సోమవారం చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు గుణ, భాగ్యవల్లి, రాజా రుద్ర కిషోర్, వరలక్ష్మి, విమల, చంద్రశేఖర్, శ్యామల, మధులత, వినుకొండ లక్ష్మణరావులు మృతుని కుటుంబానికి అందజేశారు. నాగరాజు రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేవాదాయ శాఖ తరపున కూడా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఈవో జయ కుమార్ మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ నాగరాజు రెడ్డి కుటుంబానికి ఆలయం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని బెనిఫిట్స్ అందేలా చూస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు.

# సరస్వతీ దేవి అవతారంలో నైనేరమ్మ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డీ ఎం పురం పంచాయతీ పరిధిలో ఉన్న పాత దేరాకండిగా గ్రామం సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ నైనేరమ్మ దేవస్థానం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని సరస్వతీ దేవి అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉభయదారులుగా ఆముదాల మురళి సతీమణి సుగుణ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆనందుడు కార్యనిర్వాకుడు ప్రకాష్,రాము ఆముదాల మల్ల కేతన్ సుదీప్ జీవన్ యువరత్న వెంకటేష్ వాసు అర్చకులు ఎలుమలై గ్రామ భక్తులుప్రజలు పాల్గొన్నారు అనంతరం తీర్థప్రసాదం వినియోగం జరిగింది.



**సరస్వతీ దేవి అవతారంలో గ్రామదేవత బంగారమ్మ:** కార్వేటి నగరం లో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారు ఆలయం ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం, పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలిసిన అంకాల పరమేశ్వరి ఆలయం, బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హను హనుమంతు లక్ష్మణ సీతా కోదండ రామస్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా వనజాక్షి వెంకటేశులు, అంబరీష్ రాజు, జ్యోతి కోదండపాణి మొదలియార్, జమున నాగరాజు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సరస్వతీ దేవిగా బోయకొండ గంగమ్మ



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మ హోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారి ని సరస్వతి దేవి అలంకారంలో తీర్చిది ద్దారు. ఉదయం వేద పండితులు, అర్చకులు ఆధ్వర్యం లో విశేష అభిషేకము సరస్వతి దేవి అలంకారం చేశారు. మూలా నక్షత్రం కావడంతో ప్రత్యేకించి సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అక్షరాభ్యాసం చేశారు. చౌడేపల్లి విజయవాణి సంస్థలు తిరుపతి వేణుగోపాల్ రెడ్డి, సుగుణ, మదనపల్లి బాలాజీ ఇండస్ట్రీస్ ,చౌడేపల్లి మిద్దిన్తి శంకరనారాయణ రాజేశ్వరమ్మ, శిరీష రాధాకృష్ణ గాజుల పద్మావతమ్మ, జమున నాగరాజా బెంగళూరు, చక్రధర్ రాధిక చిత్తూరు, అనిల్ కుమార్ అనూష బెంగళూరు, కార్తీ తోని పుంగనూరు, రెడ్డి రాధిక నాగేళ్ల దినేష్ చిత్తూరు, వెంకట నాయుడు సురేఖ రాణి చిక్క మునిశెట్టి కుటుంబ సభ్యులు సరస్వతి అలంకారమునకు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఉభయదారుల ఆధ్వర్యంలో యాగశాల నందు వివిధ హెూమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.



# సీఎం తోనే స్వర్ణకుప్పం సాధ్యం : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**శాంతిపురం, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే స్వర్ణ కుప్పం సాధించేందుకు సాధ్యపడుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నములు అన్నారు సోమవారం పెద్ద బొమ్మనపల్లి గ్రామానికి నూతనంగా మంజూరైన నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం స్వర్ణ కుప్పం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు 2029 నాటికి అభివృద్ధి పనులను పూర్తి చేసి స్వర్ణ కుప్పం సాధిస్తారు అన్నారు అందులో భాగంగానే రూ 41 లక్షలతో కుప్పం పలమనేర్ జాతీయ రహదారి నుండి పెద్ద బొమ్మనపల్లి గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు మంజూరు చేశారు అన్నారు ప్రభుత్వం ఏర్పడి 15 నెలలకే సుమారు రూ 2800 ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు అంతేకాకుండా మరింత ఖర్చు చేసి అభివృద్ధి చేయబడతారన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్ కుమార్ మాజీ అధ్యక్షులు విజయరామిరెడ్డి రాళ్ల బుదురు మాజీ క్లాస్ సరి ఇంచార్జ్ చంద్రశేఖర్ రెస్కో డైరెక్టర్ అనసూయ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పీవీ నాగరాజు యూనిట్ ఇన్చార్జిలు ఆర్ఎస్ మనీ కడ సభ్యురాలు సుగుణమ్మ నేతలు కేశవులు శివ జయరాం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రభుత్వ ఎస్సి సంక్షేమ



హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నె మల్లికార్జున విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమ హాస్టల్ ప్రభుత్వం మెనూ ప్రకారం పోషకాహారం, పరిశుభ్రత ఆహారాన్ని విద్యార్థులకు అందించడంలో వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. ఇటీవల ఫుడ్ సేఫ్టీ కమిషన్ సభ్యులు హాస్టలను తనిఖీచేయగా అందులో అనేక అవకతవకలు బయటపడ్డాయని తెలిపారు. హాస్టల్లో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆందోళనకరమన్నారు. విద్యార్థులు పోషకాహారం లేని భోజనం తినడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందన్నారు. వార్డెన్లు ప్రభుత్వ నియమ నిబంధనలను పక్కన పెట్టి హాస్టళ్లకు హాజరు కావడం లేదని, తద్వారా విద్యార్థుల పర్యవేక్షణ సంరక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యోగా ఫిజికల్ ట్రైనింగ్ చేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వస్తున్నారని మండిపడ్డారు. వార్డన్లు చేస్తున్న వ్యవహారం బయటికి రావాలంటే ఆకస్మికంగా ఎస్సీ వెల్ఫేర్ అధికారులతో కలిసి తక్షణ తనిఖీ చేపట్టాలని కోరారు. ఫుడ్ కమిషన్ రిపోర్ట్ ను బహిర్గతం చేసి అందులో పేర్కొన్న వార్డెన్లను సస్పెండ్ చేయాలని, హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య, విద్య అవసరాలకు తగిన విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్య, విద్య అవసరాలకు తగిన విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# బల్లి త్రినాథ్ జన్మదిన వేడుకలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని మేరీ అనాధ వృద్ధాశ్రమంలో సోమ వారం టిడిపి నేత బల్లి ముత్యాలయ్య, మల్లీశ్వరి దంపతుల కుమారుడు బల్లి త్రినాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా త్రినాథ్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేత బల్లి ముత్యాలయ్య మాట్లాడుతూ తన కుమారుడు త్రినాథ్ జన్మదిన వేడుకలు అనాధాశ్రమంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

# శ్రీతారనేల సరస్వతి దేవిగా దుర్గాదేవి దర్శనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువులో వెలసిన శ్రీ శక్తిపీఠంలో సోమ వారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవాలు 8వ రోజు కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో శ్రీ తారా నీలసరస్వతీ దేవికి విశేష పంచామృత అభిషేకం, హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ తారా నీలసరస్వతీ దేవి రూప అలంకరణలో, విశిష్ట పూజ, హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. మాతాజీచే 10 సంవత్సరాల లోపు పిల్లలకు అక్షరాభ్యాసం జరిపించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహంను పొందారు. ఆలయానికి వచ్చిన భక్తులు అందరికీ అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కళాకారులతో గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే మరకత శక్తికాళీ దేవికి తారా నీలసరస్వతీ దేవిరూప అలంకరణ చేశారు. కార్యక్రమంలో శ్రీ శక్తిపీఠం ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో ఎస్వీయూ ప్రొఫెసర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఫిజిక్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ సీకే జయశంకర్ వరుసగా ఆరో సారి ప్రంచంలోని టాప్ 2శాతం శాస్త్ర వేత్తలో ఒకరుగా స్థానం స్వంతం చేసుకున్నారు. ఈ మేరకు స్టాన్ఫోర్డ్ వర్సిటీ సర్వే వెల్లడించింది. 2025 ఏడాదికి సంబంధించి స్టాన్ ఫోర్డ్ ఎల్సెవియర్ నివేధక ప్రకారం భౌతిక శాస్త్ర రంగంలో భారతీయ శాస్త్ర వేత్తలలో 60వ స్థానం స్వంతం చేసుకున్నట్లు ఆ నివేధిక పేర్కొంది. ఈ సందర్భంగా వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, ఫిజిక్స్ విభాగం హెచ్ఐడీ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు, అధ్యాపకులు ఆయనను అభినందించారు.

# గర్భవతులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** గర్భవతులు బాలింతలు పౌష్టి కాహా రాన్ని తీసుకోవాలని ఐసిడి ఎస్ ఎసిడిపిఓ సుజాత సూపర్వై జర్లు సులోచన రాధాలు అన్నారు. పౌష్టి కాహార మహెూత్సవాల సందర్భం గా స్థానిక సచివాలయంలోనూ అదే విధంగా మండలంలోని కాటి పేటీలో పౌష్టికాహారం పై తల్లులు వారి భర్తలకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. గర్భవతులు ఎప్పటికప్పుడు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ప్రభుత్వం అందించే పౌష్టి కాహారంతో పాటు చుట్టుపక్కల ఉన్న వనరులను తీసుకొని ఆరోగ్య వంతమైన పిల్లలు పుట్టేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనం తరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# శారదా దేవి అలంకారంలో చాముండేశ్వరి దేవి



**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చదళ్ల గ్రామంలో శ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి విజయ దశమి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు చదువుల తల్లి శ్రీ శారదగా దర్శన మిచ్చారు. ఉత్సవాల నిర్వాహకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతుల సమక్షంలో శ్రీ సరస్వతి దేవి మూల మంత్ర హెూమాన్ని రుద్రహెూమాన్ని ఋత్వికులు వైభవంగా సరస్వతీదేవి మూలమంత్ర హెూమం, శ్రీ రుద్రహెూమాలకు వేణుగోపాల్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు హెూమదేవతలకు ప్రీతికరమైన నైవేద్యాలతో పూర్ణాహుతి అందజేశారు. అనంతరం ఎన్వీఆర్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వినియోగ కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం జరిగిన వినోద కార్యక్రమాలలో రేలారే రేలా ఫేంమ్ కళాకారుడు, రాష్ట్ర ప్రభుత్వ కళారత్న అవార్డు గ్రహీత దామోదర గణపతి ఆధ్వర్యంలో గొప్ప జానపద పాటలు , నృత్యాలు అలరించాయి. బృందానికి చెందిన కళాకారులను ట్రస్ట్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి సభ్యులు శాలువులతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

## గురజాల చెన్నకేశవులనాయుడును సన్మానం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే తండ్రి గురజాల చెన్నకేశవుల నాయుడుకు ఇటీవల బెంగుళూరులోని పీస్ యూనివర్శివటీ వారు డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా చిత్తూరు రూరల్ మండల తెలుగు దేశం పార్టీ నాయకులు చిత్తూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో సోమవారం పూలమాల, దుశ్శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురజాల చెన్నకేశవుల నాయుడుకు బెంగుళూరు లోని పీస్ యూనివర్శిటీకి అందించిన సేవలను గుర్తించి, అలాగే ట్రస్ట్ ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి విద్య, వైద్య ఆరోగ్య పరంగా సహాయ సహకారాలను ఉచితంగా అందించారన్నారు. ఈ సేవలను గుర్తించి ఆయనకు డాక్టరేట్‌ను అందించారన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, చిత్తూరు రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి శ్యామ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సురేష్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవింద రాజులు, యువ నాయకుడు సహదేవన్ పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు త్వరగా పరిష్కరించండి



**ఎస్‌ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి అని తాసిల్దార్ లోకనాథ పిళ్ళై అన్నారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికల భాగంగా సమస్యల అర్జీలపై సిబ్బందికి పలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో మ్యుటేషన్ 2 రేషన్ కార్డు 3 దారి సమస్య 2పొసిషన్ సర్టిఫికెట్ 2 బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ 3ఇంటి స్థలం మంజూరు కొరకు 2 మొత్తం 14 అర్జీలు రాగా అందులో ఐదు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం అయినది మిగిలినవి దశలవారీగా పరిష్కరించబడునని తెలిపారు ఈ కార్యక్రమంలో అర్జీదారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు, కార్యకర్తలకు అండగా వైసిపి డిజిటల్ బుక్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా వైసిపి డిజిటల్ బుక్ ఏర్పాటు చేయడం జరిగిందని వైసిపి నేత సూర సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రతినిత్యం అందరికీ అందుబాటులో ఉంటూ వైయస్సార్ పార్టీకి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలను ఎన్డీఏ కుటమి నాయకులు ఇబ్బందులు, తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి నాయకులకు భయపడే ప్రసక్తే లేదని వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలో కూటమి పరిపాలనలో శాంతి భద్రతలు కు విఘాతం గలుగుతున్నదని శాంత భద్రతలు కాపాడాలని కోరారు. ఈ డిజిటల్ బుక్‌లొ మా వైయస్సార్ నాయకులు, పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరిని ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేస్తామని తెలిపారు.




## పాతవీరాపురంలో వైభవంగా పొంగళ్ళు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలం పాత వీరాపురం గ్రామంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి పాత వీరాపు రంలో కొంగర వారు 70 కుటుంబాలు పెద్ద దేవుళ్ళుకు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. కొంగర శివ అన్నదానాలతో వీరాపురం గుర్రప్ప స్వామికి పొంగళ్ళ పెట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం హాజరై ప్రత్యేక పూజలతో హారతులతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మునిరత్నం రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముని రంగారెడ్డి, కొంగర దాము, కొంగర రవి, కొంగర మునస్వామి రెడ్డి, కొంగర మునిరత్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.31.07లక్షల సీఎం సహాయనిధి పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురుజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వైద్య సేవల కోసం సాయం చేయాలని కోరిన వారికి అండగా నిలిచారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో వైద్య సేవల నిమిత్తం ఎమ్మెల్యే ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రూ.31,07,162 విలువైన సాయం అందించారు. సోమవారం చిత్తూరులోని గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 27 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. చిత్తూరు అర్బన్ కు సంబంధించి 16 మంది, చిత్తూరు రూరల్ ఆరుగురు, గుడిపాల మండలానికి సంబంధించి 5గురికి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు వైద్య సేవలు ఆర్థిక భారం కాకూడదనే మంచి ఉద్దేశంతో దరఖాస్తు చేసుకున్న వారికి సాయం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో



మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నాయకులు సుబ్బా నాయుడు, బాలాజీ నాయుడు, మోహన్ రాజ్, జయచంద్ర నాయుడు, రఘు, ఈశ్వర్, నరేష్, పచ్చయప్ప, గిరి, వరలక్ష్మి, మధు, ఉదయ్, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బండి బాటను కబ్జా చేసిన విశ్రాంత ఉద్యోగి

**- యుడీఎస్ పై రాతి కుసాలతో కంచే**

**- తహశిల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన బాధితులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కబ్జాకు కాదేది అనర్హం.. అంటూ ఓ విశ్రాంత ఉద్యోగి తుడ అధికారులు ఇటీవల నిర్మించిన యుడిఎస్ పై రాతికుసాలతో కంచి వేసి ఏకంగా బండి బాటను ఆక్రమించారు. దీంతో బాధితులు చంద్రగిరి తహశిల్దార్ శివరామ సుబ్బయ్యకు వినతి పత్రం సమర్పించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామ లెక్క దాకాలో విజయనగర కాలనీ సమీపంలో గతంలో పిచ్చినాయుడు పల్లి, శానంట్ల, గొల్లవాడి కాలవ, మఠంపల్లి గ్రామాలకు వెళుతున్న బండి బాట దారిని చంద్రగిరి గ్రామంలో ఉన్న బి నాదముని రెడ్డి అనే విశ్రాంత ఉద్యోగి కబ్జా చేశారు. ఇటీవల తిరుపతి పట్టణ అబివృద్ధి సంస్థ విధులతో రూపొందించిన అండర్ డ్రైనేజీ వ్యవస్థ పై రాతి కుసాలతో కంచెను ఏర్పాటు చేశారు. దీంతో దారి కబ్జా చేసినట్లు అయింది. అటు పక్క ఓ వెంచర్లో ఉన్న 13 కుటుంబాలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. దీంతో బాధితులు స్థానిక తహశిల్దారును కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదును తీసుకున్న తహశిల్దార్ శివరామ సుబ్బయ్య స్పందించి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కబ్జాని తొలగించాలని అధికారులను ఆదేశించారు.



## సభ్యసమాజం తలదించుకునేలా బాలకృష్ణ వ్యాఖ్యలు

**- నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్ :** ప్రజలకు మేలు చేసేలా చట్టసభల్లో శాసనాలు చేయాల్సిన చోట ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని, ఆయనలో అహంకారా నికి నిదర్శనమని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ఎమ్మెల్యే బాలకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఐదేళు ముఖ్య మంత్రిగా పని చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై శాసన సభలో చేసిన అనుచిత వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు వన్నె తెచ్చి, రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మవిభూషణ్ అవార్డు స్వీకరించిన, మాజీ కేంద్ర మంత్రి చిరంజీవిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాలకృష్ణ అహంభావానికి నిదర్శనమని అన్నారు. ఈ విషయంపై చిరంజీవి వెంటనే స్పందించడం హర్షణీయమని ఆమె పేర్కొన్నారు. సభలో ఎమ్మెల్యే బాలకృష్ణ మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఉద్దేశించి అమర్యాదకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మాజీ సీఎం జగన్ గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ఆకట్టుకున్న బొమ్మల కొలువు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా బండ్ల వీధి లోని రెడ్డప్పగారి తిప్పారెడ్డి వారి కుటుంబ సభ్యులు చంద్రారెడ్డి, మునస్వామి రెడ్డి, ధనలక్ష్మి, రిటైర్డ్ టీటీడీ ఏఈఓ కోమలమ్మ నివాసంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ బొమ్మల కొలువులో 9 మెట్లు ఏర్పాటు చేసి శ్రీవిష్ణు మూర్తి దశావతారాలను, అష్టలక్ష్ములూ, క్రిష్ణ లీలలు, త్రిమూర్తులు, శ్రీ రామ కుటుంబం, శివ కుటుంబం, క్రిష్ణ బ్రుందా వనం, కుచేల స్నేహం, రామాయణ ఘట్టాలను కొలువు తీర్చారు. గత 60 సంవత్సరాలుగా భాగవతంలోని ఘట్టాలు తెలియపరుస్తూ బొమ్మలను ప్రదర్శనలో ఉంచారు. భారతీయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను, వారసత్వ విలువలను భవిష్యత్ తరాలకు తెలియజెప్పే విధంగా బొమ్మలు కొలువు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాయలసీమ రంగస్థలి ఛైర్మెన్ గూండాల గోపినాథ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నాల జేజిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మురళి, శాంబోలా హరినాథ్, బండ్ల వీధి వాస్తవ్యులు మునినాథరెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, పులిగోరు మునేంద్ర రెడ్డి, అన్నారెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## మిథున్ రెడ్డి బెయిల్ మంజూరు పట్ల హర్షం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** లిక్కర్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి మంజూరుతో న్యాయం గెలిచిందని వైఎస్సాఆర్సీపీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి అన్నారు. మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో వైఎస్సాఆర్సీపీ యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్వీయూ ఎదుట బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి, పూలమాలలు వేసి న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ లేని లిక్కర్ కేసుని సృష్టించి ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా 69 రోజులపాటు జైలు పెట్టిన కూటమి ప్రభుత్వానికి ఏసీబీ కోర్టు తీర్పు చెంపపెట్టు అన్నారు. కూటమి ప్రభుత్వానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎంత ఇబ్బంది పెట్టాలని చూసిన వాళ్లు భయపడే రకం కాదని, రెట్టింపు ఉత్సహంతో వైఎస్ జగన్మోహన్రెడ్డి కోసం కష్టపడుతారని అన్నారు. అక్రమ కేసులతో వైఎస్సాఆర్సీపీ అడ్డుకోవాలని అనుకోవడం చంద్రబాబు, లోకేష్ తెలివితక్కువతనం అన్నారు. ఏడాదన్నార పాలనలో కూటమి ప్రభుత్వానికి వచ్చిన వ్యతిరేకతతో ఉక్కిరిబిక్కిరి అవుతోందని, ప్రజా సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డికి ప్రజల నుండి అపూర్వ ఆదరణ వస్తోంది అన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉన్నారనే ఉద్దేశంతో జరగని లిక్కర్ కుంభకోణాన్ని సృష్టించి మిథున్ రెడ్డిని ఇరికించారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు అమరనాధ్ రెడ్డి, ముని కుమార్, కోటేశ్వర రావు, జ్ఞానేంద్ర రెడ్డి, నాగి రెడ్డి, సాయి, లవ కుమార్, ఉమాపతి రెడ్డి, హరి నాయక్, చెంగల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా రాజశ్రీ బిర్లా జన్మదిన వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** గాంధీ రోడ్ కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు ఆధ్వర్యంలో పద్మభూషణ్ రాజశ్రీ బిర్లా 71వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ పి.సి.రాయులుతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ పద్మ భూషణ్ రాజశ్రీ బిర్లా, ఆదిత్య బిర్లా గ్రూపులో డైరెక్టర్‌గా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చైర్మన్‌గా సిఎస్ఆర్ ద్వారా దేశంలో పేద ప్రజల వైద్యం నిమిత్తం కోట్ల రూపాయల ఖర్చు చేసి గొప్ప మనసును చాటుకున్నారని కొనియాడారు. కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు నిర్వహిస్తున్న నిరంతర సేవలను అభినందించారు. అనంతరం సుమారు వెయ్యి మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, పార్థసారథి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ రథంపై ఊరేగిన దేవదేవుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాస భక్తుల నృత్యాలతో ను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణరథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడం వల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం. స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, జేఈఓ వీర బ్రహ్మం, సీవీ ఎస్వో మురళీ కృష్ణ, సీఈ సత్యనారాయణ, ఇతర అధికారు లు పాల్గొన్నారు.







## హనుమంత వాహనంపై కోదండరాముని అలంకరణలో మలయప్ప

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు కోదండరాముని అవతారంలో ధనుస్సు, బాణంధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.



**హనుమంత వాహనం - భగవత్ భక్తి ప్రాప్తి...** హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రి వాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురుశిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వవివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్యఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.




## గజ వాహనంపై మలయప్ప కనువిందు

### వాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా మహా లక్ష్మి-పద్మజ-పద్మావతి, వైష్ణవి గజాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం రాత్రి 7 గంటలకు మలయప్పస్వామి వారు గజవాహనంపై దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహన సేవలో దర్శించుకున్నారు.



**గజ వాహనం-కర్మ విముక్తి....** నిద్ర లేవగానే ఐశ్వర్యానికి ప్రతీక అయిన ఏనుగును దర్శించడం వల్ల భోగభాగ్యాలు అభివృద్ధి అవుతాయి. మంగళకరమైన గజరాజుకు అతిశయమైన మంగళత్వం కలిగించేందుకు శ్రీవారు ఆరో రోజు తన సార్వభౌమత్వాన్ని భక్తులకు తెలిపేందుకు గజవాహనంపై ఊరేగుతాడు. ఏనుగు ఓంకారానికీ, విశ్వానికీ సంకేతం. స్వామి ప్రణవరూపు డు, విశ్వాకారుడూ, విశ్వాధారుడూ కనుక గజరాజుపై ఊరేగడం ఎంతో సముచితం. ఈ ఉత్సవం మనలోని అహంకారం తొలగితే మనపై రక్షకుడుగా భగవంతుడుంటాడనే సంగతి గుర్తు చేస్తుంది.

**వాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా శ్రీవారి గజాలు...** శ్రీవారి ఆలయ గజాలు మహాలక్ష్మి, పద్మజ, పద్మావతి, వైష్ణవి నేతృత్వంతో మలయప్ప వాహన సేవల వైభవాన్ని పెంచాయి. రంగురంగుల అలంకారాలతో గజవాహనం ముందు శరవేగంగా కదులుతూ భక్తులకు కనువిందు చేశాయి. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, జేఈఓ వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## హనుమంత వాహన సేవలో అలరించిన నృత్య, కళా ప్రదర్శనలు





**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం ఉదయం నిర్వహించిన హనుమంత వాహన సేవలో దేశం నలుమూలల నుండి విచ్చేసిన ప్రసిద్ధ కళాబృందాలు తమ అద్భుతమైన ప్రదర్శనలతో వాహనసేవకు ఆధ్యాత్మిక శోభను, విశేషమైన కళాత్మకతను తీసుకొచ్చాయి. మొత్తం 26 కళాబృందాలు పాల్గొన్నాయి. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 607మంది కళాకారులు తమ ప్రదర్శనలను ఇచ్చారు. దేశంలోని 18రాష్ట్రాల నుండి బృందాలు ఈ సేవలో భాగమయ్యాయి. కేరళ, తమిళనాడు, కర్ణాటక, హర్యానా, ఛత్తీస్‌గఢ్, గోవా, తెలంగాణ, ఒడిస్సా, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, బీహార్, మణిపూర్, పంజాబ్, జమ్ము కాశ్మీర్ వంటి 15కు పైగా రాష్ట్రాల నుంచి వచ్చిన ఈ సాంప్రదాయ నృత్యాలు, ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. కేరళ నుంచి వచ్చిన యక్షగానం (నవదుర్గ), తమిళనాడు నుంచి పాండిచ్చేరి ఫోక్ డాన్స్, మైలట్టం, కర్ణాటక నుంచి పిన్నాల్ ఆండాళ్ డాన్స్, తెలంగాణ బృందం ప్రదర్శించిన కోలాటం, హర్యానా నుంచి ప్రదర్శించిన ఉల్లాసభరితమైన నృత్యాలు, హిమాచల్‌ప్రదేశ్ సాంప్రదాయ నృత్యాలు, అలాగే ఢిల్లీ నుంచి వచ్చిన చౌమయూర్ బంజ్ ప్రదర్శనలు ఉత్తరాది కళా వైవిధ్యాన్ని చాటాయి. జమ్ము కాశ్మీర్ నుంచి వచ్చిన రౌఫ్ నృత్యం, పంజాబ్ లూధి నృత్యాలు ఉత్తర భారతదేశపు ఉల్లాసభరితమైన జానపద సంస్కృతిని ప్రతిబింబించాయి. ఒరిస్సా సంబల్పూడి నృత్యం ప్రత్యేకమైన గౌటిపు నృత్యాలు కనువిందు చేశాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి పంతి నృత్యం, బీహార్ నుంచి వచ్చిన సమాచకేవ ప్రదర్శనలు మధ్య భారతీయ సాంప్రదాయ శైలిని ఆవిష్కరించాయి. మణిపూర్ నుంచి మైబిజాగోయి నృత్యం ఈశాన్య భారతదేశపు సంస్కృతిని పరిచయం చేసింది. మహారాష్ట్ర నుంచి గొందళ్ నృత్యం, శక్తివంతమైన డ్రమ్ముల విన్యాసాలు ప్రేక్షకులకు ఉత్తేజాన్నిచ్చాయి. గోవా కల్చరల్ డిపార్ట్‌మెంట్ సమర్పించిన గోవా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీరామ పట్టాభిషేకం, రామావతారం వంటి పౌరాణిక ఘట్టాలను కళాకారులు తమ నృత్య రూపకాల ద్వారా అద్భుతంగా ప్రదర్శించి, భక్తి భావాన్ని పెంపొందించారు.







## గ్రామ పంచాయతీల ఆర్థిక పరిపుష్టిపై శిక్షణ తరగతులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామ పంచాయతీలు ఆర్థిక పరిపుష్టి మరియు ఆర్థిక వ్యవహారాలపై శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో చంద్రమౌళి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల పై పంచాయతీ సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెన్స్ కు మరియు ఇంజినీరింగ్ అసిస్టెన్స్ పై సొంత ఆదాయ వనరులు గురించి గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే సొంత వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో మధుసూదన్, కార్వేటినగరం మేజర్ పంచాయతీ ఈవో నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులు తాహసిల్దార్‌కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి, తొట్టంబేడు ఎమ్మార్వో కార్యాలయాలు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు మించల శివ కుమార్, రుద్ర పాకు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం భగత్ సింగ్ కాలనీ, అమ్మపాలెం, కొత్తపాలెం మిట్ట, తొండమనాడు, పుల్లారెడ్డి కండిగ గ్రామాలలో నిరుపేదలకు ఇంటి స్థలాలు లేవని రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఇంటి స్థలాలు లేని నిరుపేదల గుంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, తొట్టంబేడు మండలం ఎల్‌ఐసి కాలనీ, ఈదులగుంట, తొట్టంబేడు గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలాలు లేవని, ఎల్‌ఐసి కాలనీ కట్టపై గత 30 సంవత్సరాలు నుండి ఇట్టి స్థలాలు లేకుండా పూరే గుడిసెల్లో నివసిస్తున్నారని తెలిపారు. ఇంటి స్థలం, పక్కా గృహాలకు హౌసింగ్ రుణాలు ఐదు లక్షలు రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో 03 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పై గ్రామాలు వారికి ఇంటి స్థలాలు కట్టుకున్న ఇండ్లకు పట్టాలు మంజూరు చేయాలని శ్రీ కాళహస్తి తాహసిల్దార్ జనార్దన్ రాజు, తొట్టంబేడు తాహసిల్దార్ భారతికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాజయ్య, గోపాలు, ధనమ్మ, సుబ్బమ్మ, ధనలక్ష్మి, అమరావతి, పరశురామయ్య, మల్లేశ్వరి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరుతో చౌడేపల్లిలో సంబరాలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి న్యాయస్థానం



బెయిల్ మంజూరు చేయడంతో చౌడేపల్లిలో సంబరాలు చేసుకున్నారు. స్థానిక బస్టాండ్ లో బాణాసంచాలు పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు. వైయస్సార్ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ధర్మం గెలిచిందంటూ నినాదాలు చేశారు. వైకాపా యువ నాయకులు చౌడేపల్లి సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ యువ నేతలు ,హరీష్ రాయల్, పవన్ రాయల్, మంజునాథ్, శెట్టిపేట శంకర ,చౌడేపల్లి ఉపసర్పంచ్ అల్తాఫ్ ,వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతీ దేవిగా కొలువుతీరిన కన్యకా పరమేశ్వరి



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి బజారు వీధిలో గల కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని చదువుల తల్లి సరస్వతి దేవిగా అలంకరించారు. సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయాన్నే వేద పండితులచే పంచామృత అభిషేకము అనంతరం సరస్వతి అలంకారము నిర్వహించారు. పట్టణం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మూలా నక్షత్రంలో అమ్మవారి అలంకరణ అద్భుతంగా ఉన్నట్టు భక్తులు మొకరిల్లి అమ్మవారికి ముడుపులు చెల్లించారు. సాయంత్రం భక్తులకు అల్పాహార వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్‌ను పట్టించుకోని అధికారులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పంచాయతీ తూర్పు వీధిలో గతంలో ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ బాగోగులను పుత్తూరు ఆర్టీసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో కార్వేటినగరం పంచాయతీ తరపున అప్పటి సర్పంచ్ ఆర్ఎస్ సదాశివరాజు కాలంలో ఆర్టీసీ బస్టాండు పూర్తి హంగులతో నిర్మించారు. బస్సు షెల్టర్ల నిర్మాణ కోసం అప్పట్లో పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న స్థలాన్ని అప్పగించారు. బస్టాండ్ నిర్మాణం జరిగింది. బస్సు సెంటర్ లో వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో బస్సు సెంటర్ లో వేచి ఉండే ప్రయాణికుల సౌకర్యం కోసం మరుగుదొడ్లు కూడా చేపట్టారు. కార్వేటి నగరం నుండి అటు పుత్తూరు ఇటు పళ్ళిపట్టు వైపు వెళ్లే ప్రయాణికుల సౌకర్యం కోసం గతంలో ఏర్పాటు చేసిన బస్ సెంటర్ గురించి ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేద గాలికి వదిలేసారు. బస్సు షెల్టర్ ప్రాంగణంలో కంట్రోల్ పాయింట్ కూడా ఏర్పాటు చేశారు. దీనివల్ల కార్వేటినగరం నుంచి పుత్తూరు చిత్తూరు జాతీయ రహదారి మధ్య బ్రిడ్జి ఆర్టీసీ బస్సులు అన్ని అక్కడకి వెళ్ళేది. బస్ షెల్టర్ ప్రాంగణంలో నిర్మించిన గురువు కూడా పోస్ట్ ఒక షాప్ కోసం వేలంపాట ద్వారా కేటాయించేవారు. అప్పట్లో బస్ షెల్టర్ ప్రాంగణంలో ఎంతో పరిశుభ్రంగా ఉండేది. కొన్ని సంవత్సరాల తర్వాత వారి పారి శుద్యం లోపంతో ఎంతో అధ్వానంగా తయారైంది. ఆర్టీసీ బస్సులు ఎక్కి వెళ్లే ప్రయాణికులు ప్రస్తుతం బస్సు షెల్టర్ లోపలికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ ప్రయాణికులు ఎండకు వానకు సమీపంలో షాప్ వద్ద బస్ కోసం వేచి ఉండి తమ గమ్యస్థానానికి వెళ్లనున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సందర్భంగా ఈ బస్సు సెంటర్ బాగుచేసి ప్రయాణికుల సౌకర్యవంతంగా తీర్చిదిద్దామని స్థానికులు కోరుతున్నారు.

## తవణంపల్లి విద్యా వ్యవస్థ బలోపేతానికి ఎంఈఓ పి.హేమలత కృషి



**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండలంలో విద్యా రంగం మరింత అభివృద్ధి చెందేందుకు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎంఈఓ) పి. హేమలత విశేష కృషి చేస్తున్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలల్లో చేరికలు పెంచడం నుంచి నాణ్యమైన విద్య అందించేవరకు పలు చర్యలను ఆమె అమలు చేస్తున్నారు. సమాజం భాగస్వామ్యాన్ని నిర్ధారించడంలో, ఉపాధ్యాయుల పట్ల క్రమశిక్షణను పెంపొందించడంలోనూ హేమలత కీలకపాత్ర పోషిస్తున్నారు.

**విద్యకు ఆకర్షణ కల్పించే చర్యలు:** తవణంపల్లి మండలంలో పాఠశాలల్లో చేరికలు తగ్గకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. చదువుకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించే చర్యలు చేపడుతున్నారు. గ్రామాల్లో పర్యటనలు నిర్వహించి, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. "ప్రతి బడి నిండాలి - ప్రతి బిడ్డ చదవాలి" అన్న లక్ష్యంతో ఆమె చర్యలు సాగుతున్నాయి.

**సరైన వాతావరణం - మెరుగైన పాఠశాలలు:** పిల్లలు పాఠశాలల్లో ఆనందంగా నేర్చుకునే విధంగా వాతావరణం ఉండాలని హేమలత ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. భౌతిక సదుపాయాలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు వంటి అంశాలపై పాఠశాలల వారీగా సమీక్షలు చేస్తున్నారు. ఉపాధ్యాయులకు తరగతి బోధనలో నూతన పద్ధతులను అనుసరించాలని సూచనలు ఇస్తున్నారు.

**వృత్తి విద్య ప్రోత్సాహం:** భవిష్యత్తులో పిల్లలు ఉద్యోగ అవకాశాలు పొందేలా వృత్తి విద్యను ప్రోత్సహిస్తున్నారు. హైస్కూల్ స్థాయిలో ఉన్న విద్యార్థులకు కంప్యూటర్ విద్య, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించేందుకు హేమలత కృషి చేస్తున్నారు. "విద్య కేవలం పాఠాలు నేర్పడమే కాదు, జీవనోపాధి కల్పించే దిశలో ఉండాలి" అన్న అభిప్రాయంతో చర్యలు తీసుకుంటున్నారు.

**ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయం:** విద్య హక్కు ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలని భావిస్తున్న హేమలత, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వారికి తగిన సౌకర్యాలు కల్పించడం, అవసరమైన బోధన పద్ధతులు అమలు చేయడం కోసం ఉపాధ్యాయులను మార్గనిర్దేశం చేస్తున్నారు.

**నాణ్యమైన విద్య లక్ష్యం:** తవణంపల్లి మండలంలో నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యమని హేమ లత పేర్కొంటున్నారు. ఉపాధ్యాయుల శిక్షణ, తరగతి బోధన పద్ధతుల పర్యవేక్షణ, పాఠశాలలలో ఫలితాల విశ్లేషణ వంటి చర్యల ద్వారా విద్యా ప్రమాణాలను పెంచుతున్నారు. ప్రీ-సర్వీస్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, కొత్త ఉపాధ్యాయులు పిల్లలకు మంచి బోధన అందించేలా మార్గనిర్దేశనం చేస్తున్నారు.

**సమాజ భాగస్వామ్యం:** "విద్యా వ్యవస్థ విజయవంతం కావాలంటే సమాజం భాగస్వామ్యం తప్పనిసరి" అని హేమలత అంటున్నారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థి సంఘాలు, స్థానిక నాయకులను పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములుగా చేయడానికి కృషి చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీలు ద్వారా తల్లిదండ్రుల సూచనలు స్వీకరిస్తూ పాఠశాల నిర్వహణను మెరుగుపరుస్తున్నారు.

**విద్యా వ్యవస్థ బలోపేత దిశగా అడుగులు :** హేమలత చేపడుతున్న చర్యలతో తవణంపల్లి మండలంలో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతోంది. ప్రతి పాఠశాలలో చేరికలు పెరుగుతున్నాయి, విద్యార్థుల ఫలితాలు మెరుగుపడుతున్నాయి. నూతన విద్యా విధానాలు అమలవుతున్నాయి. మొత్తం మీద, ఎంఈఓ పి.హేమలత కృషి వల్ల తవణంపల్లి మండల విద్యా రంగం నూతనోత్సాహంతో ముందుకు సాగుతోంది. పిల్లల భవిష్యత్తు కోసం ఆమె చేస్తున్న కృషి సమాజంలో విశేష ప్రశంసలు అందుకుంటోంది.

## "చూడి ఆవులు మరియు లేగ దూడల సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలంలోని అన్నూరు గ్రామంలో తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) చిత్తూరు వారి సహకారంతో రైతుల కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ పాలు ఉత్పత్తి, వెన్న శాతాన్ని పెంచడంలో అజొల్లా ప్రాముఖ్యత, దానిని సాగు చేసే పద్ధతులు రైతులకు వివరించారు. పశువులకు పచ్చి మేత అందించడానికి బహుళ పశుగ్రాసాల ప్రాముఖ్యత, వాటి సాగు చేసే పద్ధతులు, అలాగే కేవలం 10 సెంట్ల భూమిలోనూ పశుగ్రాస పంటలు పెంచడం ద్వారా పశువుల ఆరోగ్యం పాల ఉత్పత్తి పెరిగే విధానాన్ని సవివరంగా వివరించారు. పశువైద్య శాస్త్రవేత్త డా. డి. అనుష మాట్లాడుతూ, చూడి ఆవులలో, ఈనిన తరువాత వచ్చే పాలు జ్వరం వంటి వ్యాధులను నివారించేందుకు పాటించవలసిన మెళుకువలు, కొత్తగా పుట్టిన దూడలను సంరక్షించే పద్ధతులు, నత్తల నివారణ చర్యలు రైతులకు వివరించారు. అదేవిధంగా ప్రస్తుతం పశువులను ప్రభావితం చేస్తున్న లంపీ స్కిన్ వ్యాధి కారణాలు, చికిత్స మరియు నివారణ చర్యలతో పాటు పొదుగు వాపు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వచ్చిన తరువాత పాటించవలసిన చికిత్సా పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే ఆవులలో సబ్ క్లినికల్ మాస్టిటీస్ ని గుర్తించడానికి ఉపయోగించే సర్ఫ్ ఫీల్డ్ మాస్టిటిస్ రీజెంట్ టెస్ట్ (%ఎఫ్‌ఎమ్‌%) గురించి వివరించారు. పశువులకు వివిధ వ్యాధుల నివారణ కోసం పాటించవలసిన సరైన టీకాల షెడ్యూల్ మరియు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.కార్యక్రమం లో భాగంగా రైతులకు లంపీ స్కిన్ వ్యాధి నివారణపై పాంప్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. ఎస్. శ్రీనివాసులు, పశువైద్య శాస్త్రవేత్త డా. డి. అనూష, అన్నూరు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.





## మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచాలి

**- మెను చార్జీలు పెంచాలి - గుర్తింపు కార్డులు ఇవ్వాలి : రాష్ట్ర కార్యదర్శి రమేష్**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఏఐటియుసి అనుబంధ ఏపీ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభ చంద్రగిరి బాలుర హై స్కూల్ ప్రాంగణంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు వేల రూపాయల వేతనంతో మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారని మెనూ చార్జీలు కూడా చాలా తక్కువగా ఇస్తున్నారని వీరిపై రాజకీయ వేధింపులు చాలా ఎక్కువగా ఉంటుందని వీరి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కూడా చిత్తశుద్ధి చూపటం లేదని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మధ్యాహ్నం భోజన పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం గా నామకరణం చేశారు తప్ప అందులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని పాఠశాలలో పనిచేస్తున్న స్కూలు ఆయాలు వాచ్మెన్లు మధ్యాహ్నం భోజన కార్మికులు వీరి సమస్యలను మంత్రి లోకేష్ పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమైన విషయం అని వారు అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు లేవని ఈఎస్ఐ పిఎస్ సౌకర్యం లేదని వీరికి కనీసం 15,000 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వమే ఉచితంగా గ్యాస్ ను సరఫరా చేయాలని పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు ఆయాలు వాచ్మెన్ లకు రెండు జతల యూనిఫాంలు సరఫరా చేయాలని గ్రాట్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని మెనూ చార్జీలు ఒక్కరికి 30 రూపాయలకు పెంచాలని అందుకోసం అక్టోబర్ 11. 12 వ తేదీలలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ కు రూపకల్పన జరుగుతుందని అందుకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే కార్మికులు సంసిద్ధత వ్యక్తం చేసి మహాసభల జయప్రదం కు కృషి చేయాలని అందుకు పెద్ద ఎత్తున వారు హాజరు కావాలని వారు అన్నారు. అక్టోబర్ రెండవ వారంలో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారులు కలిసి మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిఇఓ సంతకంతో గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రతి పాఠశాల నందు వంటగది నిర్మాణం కోసం కృషి చేయాలని అందుకు త్వరలో డీఈవోని కలిసి సమస్యలను వివరిస్తామని కొన్ని ప్రాంతాలలో కొన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపులు ఉంటున్నాయని వాటిని పరిష్కరించాలి అని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరాములు, రాజా,చంద్రబాబు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు నాగేశ్వరమ్మ,తులసి బుజ్జి ,సుబ్బమ్మ ,బాబు, రుప్పినమ్మ, తులసి తదితరులు పాల్గొన్నారు.

## సేవింగ్స్పై కార్యదర్శులకు సమీక్ష సమావేశం



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశాన్ని మండల నోడల్ ఆఫీసర్ కె. సురేష్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్ర మౌళి డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్న రక్తదానం మిన్న




**పలమనేరు మేజర్న్యూస్:** పలమనేరులోని ఏరియా ఆసుపత్రిలో, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా.ఇ.యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ విజయవంత శిబిరాన్ని ఉద్దేశించి డా.ఇ.యుగంధర్ మాట్లాడుతూ... "అన్ని దానాలకన్న రక్తదానం మిన్న" అనే సామెత మనకు ఆ నాటి నుండి వాడుకలో ఉంది. కానీ ప్రస్తుత కాలంలో రక్తం ఇవ్వడానికి ఇంకా చాలా మంది వెనకడుగు వేస్తున్నారని, రక్తం ఇవ్వడం వలన ఇచ్చిన వారికి కూడా ఎంతో మేలు చేస్తుందని, మన శరీరంలో మళ్ళీ కొత్త రక్తం ఉత్పత్తి జరగడం వలన రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఒకసారి రక్తం దానం చెయ్యడం ద్వారా ఒక ప్రాణం కాపాడటానికి ముందు అడుగు వేసినవారు అవుతారని, సంవత్సర కాలంలో ఆరోగ్య సమస్యల బట్టి సుమారుగా రెండు నుండి మూడు సార్లు రక్తదానం చేయవచ్చునని, దీనివలన మనకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని తెలిపారు. ముఖ్యంగా యువత ఇలాంటి శిబిరాలు నిర్వహించడానికి ఇందులో పాల్గొని వీటిని విజయవంతం చేసే దిశగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి చైర్మన్ నాగరాజు, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా.ఇ.యుగంధర్, డా. మమతారాణి, కౌన్సిలర్ బిఆర్సి కుమార్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, బిజెపి పార్టీ నాయకులు వంశి, ఉమా మహేష్ ప్రభాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలు సొంత ఆదాయ వనరులను సమకూర్చుకోవాలి

**- డిపిఆర్సి కోఆర్డినేటర్ హరిప్రసాద్ రెడ్డి**




**పెద్దపంజాణి, మేజర్న్యూస్:** గ్రామ పంచాయతీలు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్లపై ఆధారపడకుండా, తమకు తాముగా ఆదాయాన్ని సమకూర్చుకావాలని డిపిఆర్సి కోఆర్డినేటర్ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. పెద్దపంజాణి మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ అక్షన్ ప్లాన్ , సొంత ఆదాయ వనరులపై శిక్షణా కార్యక్రమం జరిగింది. స్థానిక పెద్ద పని అని ఎంపీపీ రెడ్డప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా డిపిఆర్సి కోఆర్డినేటర్ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ యాక్షన్ ప్లాన్లో అత్యంత ముఖ్యమైన అంశమైన "ఓన్ సోర్స్ రెవిన్యూ" (ఓన్ సోర్స్ రెవెన్యూ - సొంత ఆదాయ వనరులు) అనేది పంచాయతీలు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్లపై ఆధారపడకుండా, తమకు తాముగా సమకూర్చుకునే ఆదాయమన్నారు. దీని ద్వారా గ్రామ పంచాయతీలు ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడగలవని, గ్రామాభివృద్ధిని వేగవంతం చేయగలవన్నారు గాంధీజీ కల అయిన గ్రామ స్వరాజ్ ను సాకారం చేయాలంటే పంచాయతీలు తమ అవసరాలకు ఇతరులపై ఆధారపడకుండా ఉండాలని ఓన్ సోర్స్ రెవెన్యూ - సొంత ఆదాయ వనరులు గ్రామానికి ఆర్థిక స్వేచ్ఛను ఇస్తుందన్నారు. ఎంపీపీ రెడ్డెప్ప మాట్లాడుతూ ?సొంత డబ్బు ఉంటే, కేంద్రం లేదా రాష్ట్రం విధించిన నిబంధనలకు లోబడి కాకుండా, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి, నిధులను ఖర్చు పెట్టే అధికారం పంచాయతీకి లభిస్తుందని పేర్కొన్నారు.ఓన్ సోర్స్ రెవెన్యూ - సొంత ఆదాయ వనరులు ద్వారా అదనపు నిధులు సమకూరితే, వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సేవలను గ్రామపంచాయతీలు మరింత మెరుగ్గా అందించవచ్చన్నారు. ప్రజలు తమ పన్నులు లేదా రుసుములు పంచాయతీకి చెల్లించినప్పుడు, వారు మెరుగైన సేవలను డిమాండ్ చేస్తారని, ఇది పంచాయతీలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతుందని తెలిపారు. ఎంపీడీఓ బాలాజీ మాట్లాడుతూ ?రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 హెచ్ ప్రకారం, పంచాయతీలకు పన్నులు, సుంకాలు, టోల్లు మరియు రుసుములు వసూలు చేసే అధికారం ఉందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలోని ఇళ్లు, భవనాలు, ఖాళీ స్థలాలపై విధించే పన్ను ఇది ఓన్ సోర్స్ రెవెన్యూ - సొంత ఆదాయ వనరులలో అతిపెద్ద వనరుగా ఉండాలన్నారు. రాష్ట్ర చట్టాల ప్రకారం కొన్ని రాష్ట్రాల్లో వృత్తులు, వ్యాపారాలు చేసే వారిపై విధించే పన్ను,?రుసుములు, ఛార్జీలు,?తాగునీటి సరఫరా ఛార్జీలు, శానిటేషన్ మరియు డ్రైనేజీ ఛార్జీలు,?భవన నిర్మాణ అనుమతి రుసుములు, ?వివిధ రకాల లైసెన్స్ ఫీజులు (లైసెన్స్ ఫీజులు),?పంచాయతీలకు చెందిన మార్కెట్ కాంప్లెక్స్లు, దుకాణాల సముదాయాలు నుండి వచ్చే అద్దె, ఖాళీ స్థలాలు, చెరువులు, చేపల చెరువుల వేలం, గ్రామ పంచాయతీ నిబంధనలను ఉల్లంఘించినందుకు విధించే జరిమానాలు ఓన్ సోర్స్ రెవెన్యూ - సొంత ఆదాయ వనరులను పెంచడానికి ఆచరణాత్మక చర్యలని వివరించారు. పంచాయతీలు సొంత ఆదాయాన్ని పన్ను వసూళ్లలో సామర్థ్యాన్ని పెంచడం,?పారదర్శకత పన్నుల డిమాండ్ మరియు వసూళ్ల వివరాలను గ్రామసభలో స్పష్టంగా ప్రకటించాలన్నారు.సమర్థ పంచాయత్ వంటి డిజిటల్ ప్లాట్ఫామ్లను ఉపయోగించి పన్ను వసూళ్లను ఆన్లైన్లో చేయాలని, దీంతో వసూలు ప్రక్రియను సులభతరం అవడమే కాక అవకతవకలకు తావుండదనీ పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో కొత్తగా నిర్మించిన ఆస్తులు, వ్యాపారాలను గుర్తించి, వాటిని పన్ను పరిధిలోకి తీసుకురావడానికి క్రమం తప్పకుండా సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లకు గడువులు విధించి, ముందుగా చెల్లించిన వారికి రాయితీలు, ఆలస్యంగా చెల్లించిన వారికి జరిమానాలు విధిస్తే పన్నుల వసూలు సులభతరం అవుతుందన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డు నిర్వహణ, పార్కింగ్ వంటి సేవలకు తగిన విధంగా యూజర్ ఛార్జీలు వసూలు చేయడం. పంచాయతీలను బలోపేతం చేయడమే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ లక్ష్యమని మన ఓన్ సోర్స్ రెవెన్యూ - సొంత ఆదాయ వనరులను పెంచడం అనేది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు, మన స్థానిక పాలనా సంస్థల పరిణతికి, నాయకత్వ సామర్థ్యానికి నిదర్శమని చెప్పారు. ప్రతినిధులు,అధికారులు స్థానిక ఆస్తులను గుర్తించి, వనరులను సేకరించి, ఆ నిధులను అత్యంత పారదర్శకతతో గ్రామాభివృద్ధికి ఉపయోగించినప్పుడు గ్రామాభివృద్ధి కృషికి నిజమైన విజయం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు, సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రైతులు పంటల నమోదును తప్పనిసరిగా చేయించాలి

**- అంతర్జాలంలో నమోదుపై శిక్షణ**




**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** రైతుల చే పంటల నమోదు కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేయించాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆన్లైన్లో పంటల నమోదు కార్యక్రమాన్ని ఎలా చేయించాలి అన్న అంశంపై స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు వ్యవసాయ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. రైతులు తాము వేసిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ నందు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించు పథకాలు పొందడానికి పంట నమోదు పంట నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. పంటల బీమా పొందడానికి, ప్రకృతి వైపరీత్యాల వల్ల వరదల కారణంగా పంట నష్టపోతే రైతుకు బీమా క్లైమ్ వస్తుందన్నారు. పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం ఇస్తున్న ఇన్పుట్ సబ్సిడీ పొందడానికి కూడా పంటల నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. కాబట్టి రైతులు తాము వేసిన పంటలను తప్పనిసరిగా రైతు సేవ కేంద్రం నందు సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది వీఆర్వోలు ,డిప్యూటీ తాసిల్దార్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులపై దాడులు ఆపాలి : సిఐటియు డిమాండ్

**గూడూరు, మేజర్న్యూస్:** మున్సిపల్ కార్మికులపై దాడులు ఆపాలి అంటూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయము ఎదుట నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్లో పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న పద్మ పై జనసేన కార్పొరేటర్ దాడి చేసి నీచంగా మాట్లాడటం, సభ్య సమాజం సిగ్గుపడేలా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. అలాగే అనంతపురం నగరంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో వాటర్ సెక్షన్ లో పనిచేస్తున్న గౌరీ శంకర్పై అధికారులు అక్రమ కేసులు బనాయించి, పోలీస్ కేసు పెట్టేందుకు కుట్రపూరితంగా వ్యవహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్నది చిన్నపాటి ఉద్యోగం అని, రాజకీయ నాయకులు, అధికారులు కార్మికులపై జులుం ప్రదర్శించడం ఏమిటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధారా కోటేశ్వరరావు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి రమేష్, భూలోక మురళి, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, సహాయ కార్యదర్శి ఎన్ వెంకటరమణ, జి మణి, శాంతి వర్ధన్, డి.మణెమ్మ, కె విజయ బి పెంచలమ్మ, కె.పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.









రథోత్సవంలో భాగంగా
శ్రీవారికి పూజా కైంకర్యాలు



# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక







## స్వర్ణ రథోత్సవం







శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరుమాడ వీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు.

తిరుమల
మేజర్‌న్యూస్









# గజవాహనంపై శ్రీవారి ఉత్సవం















# ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**పెనుమూరు, మేజర్ న్యూస్.** భారతదేశంలో ప్రతి పౌరుడు తమ హక్కులను కలిగి ఉండడమే కాకుండా వాటి పై అవగాహన కలిగి సమాజంలో తమ సమానత్వాన్ని పెంపొందించుకోవాలని పెనుమూరు తాసిల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం పెనుమూరు మండలంలోని పులికల్లు పంచాయతీ చెర్లోపల్లి ఎస్టీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లోని ప్రతి గిరిజన కాలనీ, వెనుకబడిన గ్రామాలను గుర్తించి వారికి మౌలిక వసతులతో పాటు సామాజిక అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా ఎస్టీ కాలనీలలో సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) పై అవగాహన కల్పించడానికి, అధికారులు చట్టాలపై అవగాహన ప్రజలు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలని, కుల ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా అందేలా చూసుకోవాలని సూచిస్తారు. కుల దూషణలు, దిశ యాప్ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి2 భాస్కర్ నాయుడు, ఎస్సై వెంకట నరసింహ, మాజీ ఎంపీపీ షణ్ముగ వర్మ, స్థానిక గ్రామస్తులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని డీకేపల్లి మాజీ సర్పంచ్ మణి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అనాధలకు అండగా నిలుస్తూ, ఎన్నో అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఆయన, గత వారం రైల్వే స్టేషన్ సమీపంలో మరణించిన ఓ గుర్తు తెలియని వ్యక్తి శవానికి కూడా అంత్యక్రియలు నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి వారు సమాచారం అందించిన వెంటనే స్పందించి, ఎవరికీ ఆశ్రయం లేని ఆ మృతదేహానికి తగిన గౌరవంతో డీకేపల్లి స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపారు.సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే మణి ఇంతకుముందు కూడా పలువురు అనాధ శవాలకు తన ఖర్చుతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు.అంత్యక్రియలు నిర్వహించడానికి సహకరించిన వారిలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.



## శ్రీ సరస్వతి దేవి అలంకారంలో
# శ్రీ ఆరిమాని గంగమ్మ



**ఎస్ ఆర్ పురం, మేజర్‌న్యూస్:** శ్రీ సరస్వతి దేవి అలంకారంలో శ్రీఆరిమాని గంగమ్మ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు .మండలంలోని ఆరిమాకుల పల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ఆరిమాని గంగమ్మ కు సోమవారం నవరాత్రి ఉత్సవంలో భాగంగా శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి అయినా వెంకట చలపతి ఆచార్యులు ముందుగా అమ్మవారికి శ్రీ ఋణ విమోచన గణపతి హెూమం శ్రీ సరస్వతి దేవి షోడశ పూజ, శ్రీ సరస్వతి హెూమం, మహా మంగళహారతి , అభిషేకము నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు వివిధ రకాల పుష్పాలు అందించారు ఈ పుష్పాలతో పుష్ప యాగము ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది అమ్మవారికి అభిషేక కార్యక్రమం నిర్వహించారు .మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు దీనికి ఉభయ దారులుగా శెట్టివానత్వం తాటిమాకులపల్లి పేరూమల్ రెడ్డి గారి ఇండ్లు గ్రామస్తులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహలు వెంకట్ రాయల్ టి హిమాచలపతి రెడ్డి, సిద్దయ్య శెట్టి, జలంధర నాయుడు, హేమాద్రి యాదవ్ , వెంకట రమణ తేజ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం నందు రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించండి..

### - పిఎసిఎస్ చైర్మన్ చిత్రనాయుడు

**యాదమరి, మేజర్ న్యూస్:** వ్యవసాయ సహకార సంఘం నందు రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించాలని సింగిల్ విండో అధ్యక్షురాలు చిత్ర నాయుడు కోరారు. సోమవారం యదమరి సహకార సంఘం నందు ఉదయం 11 గంటలకు మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. మరియు సహకార సంఘం ద్వారా రైతులకు విరివిగా రుణాలు ఇస్తామని తెలియజేశారు. మరియు రూరల్ హౌస్ మార్టేజ్ లోన్లు మూడు లక్షలు మరియు ఐదు లక్షల వరకు ఇస్తామని పంట రుణాల కింద ఐదు లక్షల వరకు సహకార సంఘం ద్వారా మంజూరు చేస్తామని తెలిపారు. మరియు కొత్తగా మంజూరైన మొగిలి అప్పకి మూడు లక్షల రూపాయలు మరియు ఎం బాబు 5 లక్షల రూపాయలు రుణాలు మంజూరైనట్లు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సూపర్వైజర్ టి ధనంజయ రెడ్డి పాల్గొన్నారు. మరియు పాలకవర్గ సభ్యులు మహబూబ్ బాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హరిప్రసాద్ నాయుడు, జ్యోతి మోహన్, సంఘ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్. గుణశేఖర్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




## భూ కబ్జా పై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని పునబాక గ్రామ రెవిన్యూలోని 1.80 సెంట్ల భూమిని ఇతర ప్రాంతానికి చెందిన వారు తమ భూమిని కబ్జా చేసారని సోమవారం నాడు రెవిన్యూ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. పునబాక గ్రామానికి చెందిన అట్ల బాలమ్మ పేరు మీద ఉన్నా సర్వే నెంబర్ 500- 9 లోని 90 సెంట్లు,డేగ చెంగమ్మ పేరు మీద ఉన్న సర్వే నెంబర్ 500-8 లోని 90 సెంట్ల భూమిని తొట్టంబేడు మండలం సింగమాల గ్రామానికి చెందిన ధనలక్ష్మి అను వారు భూ కబ్జా చేసారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు మా సమస్యను త్వరగతిన పరిష్కారం చేయాలని బాదితులు తెలిపారు.

## చంద్రన్నతోనే వడ్డెర్ల అభివృద్ధి



**శాంతిపురం, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే వడ్డెర్లు అభివృద్ధి చెందుతారని వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెద్దన్న అన్నారు. సోమవారం అమరావతిలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం అనంతరం శాంతిపురం మండల మాజీ టిడిపి అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో పెద్దన్నను ఘనంగా సన్మానించారు. వడ్డెర్లకు రాజకీయంగా సంక్షేమంగా అభివృద్ధి బాటలో నడుపుతున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు తనపై నమ్మకంతో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు కూడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుకు ఏపీ సి ఆర్ టి సి వైస్ చైర్మన్ మునిరత్నంకు మాజీ ఎమ్మెల్సీ గోనువారి శ్రీనివాసులకు మండల పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగల్ బిండో చైర్మన్ గోపాల్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నాగరాజు నేతలు చంద్రశేఖర్ రెడ్డి జైపాల్ జయరాం ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను ఘనంగా సత్కరించిన ఆర్టిఐ సభ్యులు



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం ఆర్టిఐ మండల ఇన్చార్జి ఏ సెల్వ రాజ్ ఆధ్వర్యంలో నూతన ఎంపీడీవో వనజ ను ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు అనంతరం ఆర్టిఐ జాతీయ అధ్యక్షుడు బండి పట్టాభి రెడ్డి సంస్థ చేపట్టిన అవగాహన కార్యక్రమాలను గురించి వివరించారు అనంతరం ఎంపీడీవో వనజ మాట్లాడుతూ ఆర్టిఏ యాక్ట్ 2005 గురించి సామాన్య ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అవేర్నెస్ సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేశారు అదే విధంగా మీకు కావలసిన సమాచారాన్ని త్వరగా అందిస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జాతీయ బోర్డ్ చైర్మన్ ఎస్ హెచ్ రాంప్రకాష్ జాతీయ డైరెక్టర్ సంపత్ మండల అధ్యక్షులు పి పట్టాభి డైరెక్టర్స్ కరుణాకర్ సుధాకర్ వినోద్ చంద్రశేఖరు శేఖర్ హరి మహమ్మద్ భాషా సందీప్ సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ యువనేతపై దాష్టీకం, దాడి..



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ బీజేపీ యువత అధ్యక్షులు తానికొండ్ల భరత్ కుమార్ ఒకటవ పట్టణ సీఐ డి.గోపిని అకారణంగా తిట్టాడని, బెదిరించాడని సీఐ దాష్టీకం చేశారు. తనపై సీఐ గోపి ప్రవర్తించిన తీరును. చేసిన దాడిని బాధితుడు తానికొండ్ల భరత్ నాయుడు సోమవారం మీడియాకు వివరించారు. ఆయన కథనం మేరకు శనివారం రాత్రి భరత్ కుమార్ ఓ హెూటల్ లో ఉండగా వైసీపీకి చెందిన జయ కృష్ణారెడ్డి ఉద్దేశ్య పూర్వకంగా గొడవకు వచ్చాడు. కొంత సేపటి తరువాత ఆయన సోదరుడు కూడా అక్కడకు వచ్చి భరత్ కుమార్ నాయుడుపై దాడికి దిగాడు. దీంతో భరత్ కుమార్ నాయుడు తనకు న్యాయం చేయాలని శ్రీకాళహస్తి 1 వ పట్టణ పోలీసు స్టేషనుకు వెళ్లాడు. పిర్యాదు చేయడానికి ప్రయత్నించగా అక్కడ ఉన్న సీఐ గోపి స్వీకరించ లేదు. అంతేగాకుండా వైసీపీ వారిని పంపి వేసి.. భరత్ కుమార్ కుమార్ నాయుడును స్టేషన్ లోపల కూర్చోబెట్టి లాఠీతో ఇష్ట ప్రకారం బాదాడు. దీంతో భరత్ కుమార్ శరీరం అంతా రక్త గాయాలు అయ్యాయి. ముఖం మీద కూడా రక్తం వచ్చింది. తెల్లవారు జాము వరకు భరత్ కుమార్ ను స్టేషన్ లోనే కూర్చెబెట్టి ఆ తరువాత బయటకు వదిలాడు. పోలీసు స్టేషన్ నుంచి బయటకు వచ్చిన భరత్ కుమార్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకున్నాడు, అతని శరీరం మొత్తం రక్తగాయాలతో వాచి పోయింది. కూటమి పెద్దలు, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని. అకారణంగా తనను చావ బాదిన సీఐ గోపి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని భరత్ కుమార్ డిమాండ్ చేశారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి సేవలో మాజీ ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో దేవి నవరాత్రులు ఉత్సవంలో బాగంగా బహుదూర్ పేటలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవ స్థానం మాజీచైర్మన్ అంజూరు తారక్ శ్రీనివాసు లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దుస్సాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రెసిడెంట్ పురుషోత్తం, దసరా కమిటీ చైర్మన్ మునగల రాకేష్, సభ్యులు కొత్త సురేష్ బాబు, వడ్లపూడి మధు, సుబ్బారావు, ముచేలి నాగేశ్వరరావు,కుందామ్ మోహన్, గునుపూటి బాబు, పులి రామచంద్ర, సూర సురేష్,మున్నా రాయల్,బుల్లెట్ జైశ్యామ్ రాయల్, జీవీకే రెడ్డి, యశ్వంత్, మురళి,లోకేష్, ముద్దమూడి రవి పాల్గొన్నారు.

## మహిళపై ఒంటరి ఏనుగు దాడి

**కుప్పం, మేజర్‌న్యూస్:** మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతమైన కుప్పం తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో తమిళనాడు రాష్ట్రం బసవన్న కోయిల్ సమీపంలో వ్యవసాయ పొలం వద్దనున్న వృద్ధురాలి పై ఒంటరి ఏనుగు దాడి చేసింది. గ్రామస్తులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు మారికుప్పంకు చెందిన మారెమ్మ (70) వ్యవసాయ పొలం వద్ద ఉండగా ఒంటరి ఏనుగు దాడి చేసిందని ఏనుగు దాడిలో మారెమ్మ ఎడమ చేయి రెండు ముక్కలు కాగా తీవ్రంగా గాయపడ్డ వృద్ధురాలిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కుప్పం మండలం నడు మూరు అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న ఆరు ఏనుగుల గుంపు నుండి విడిపోయిన ఒంటరి ఏనుగు మారెమ్మపై దాడి చేసినట్లు తమిళ ఆటవి అధికారులు భావిస్తున్నారు.ఆంధ్ర తమిళ నాడు సరిహద్దులో ఏనుగుల గుంపు సంచరిస్తున్న నేపథ్యంలో అడవి సరిహద్దు గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కుప్పం ఎఫ్ ఆర్ వో జయశంకర్, అటు శాఖ అధికారులు పేర్కొన్నారు. ఏనుగుల కదలకలను ఎప్పటికప్పుడు అటవీ సిబ్బంది పర్యవేక్షిస్తు న్నామని వారు తెలిపారు.

## లోక కళ్యాణ్ మేళ సద్వినియోగం చేసుకోవాలి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు పట్టణం మున్సిపల్ ఆఫీస్‌లో మెప్మా ఆధ్వర్యంలో లోక్ కళ్యాణ్ మేళ కార్యక్రమం వీధి వ్యాపారులుతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న లోక్‌కళ్యాణ్ మేళ పథకాన్ని సద్వినియోగం చేసుకొని, మీరు మీ కుటుంబ సభ్యులు మీ పిల్లలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. బ్యాంకు రుణాలు అతి తక్కువ వడ్డీతో ఇస్తున్నాయని మీరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో చెల్లించి నట్లయితే ఎక్కువ మొత్తం కూడా ఇస్తారని తెలియజేస్తూ, బయట వ్యక్తులు దగ్గర అధిక వడ్డీతో డబ్బులు తీసుకోవద్దని బ్యాంకులు రుణాలు ఇచ్చే దానికి ముందుకు వస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిరువ్యాపారులకి ఎటువంటి సమస్యలు లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఈ సమావేశంలో పాల్గొన్న బ్యాంక్ ప్రతినిధులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వీధి వ్యాపారులు సంఘం రాష్ట్ర సెక్రెటరీ, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, వీధివ్యాపారులు పాల్గొన్నారు.



## తిరుమల బ్రహ్మోత్సవాలు సందర్భంగా గరుడ సేవకు శ్రీకాళహస్తి నుండి అధిక ట్రిప్పులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆదివారం గరుడసేవ సందర్భంగా శ్రీకాళహస్తి డిపో నుండి అధిక మొత్తంలో బస్సులు తిప్పడం జరిగిందని శ్రీకాళహస్తి డిపో మేనేజర్ ఎం రేవతి తెలిపారు. శ్రీకాళహస్తి తిరుపతి మధ్య ట్రిప్పులు తిప్పడం జరిగింది. నాన్ స్టాప్ 169 ట్రిప్పులు తిరగాలి, అందులో ఘాట్ బస్సులవి 25 ట్రిప్పులు తగ్గినవి. కానీ 5 సర్వీసులు తిరుపతి నుండి చెన్నై పంపినందున 3 షెడ్యూల్ బస్సులు 2 అదనంగా త్రిప్పినందున 12 ట్రిప్పులు తగ్గినవి. మొత్తంగా 25,12=37 ట్రిప్పులు తగ్గినవి. ఉదయం నుండి అదనంగా 29 ట్రిప్పులు త్రిప్పిము. పల్లె వెలుగు సర్వీసులు 117 ట్రిప్పులు అదనంగా 6 ట్రిప్పులు ఆపరేట్ చేసినందున 123 ట్రిప్పులు, స్త్రీశక్తి పథకంలో ఉన్న బస్సులు తిప్పడం జరిగిందని తెలిపారు. అదనంగా 06 ట్రిప్పులు తిప్పామనీ తెలియచేశారు. పూల నాగరాజు ఏపీ పీ డిటి కడప జోనల్ చైర్మన్ స్త్రీశక్తి పథకంలో మరిన్ని సర్వీసులు త్రిప్పలని తెలిపారు. సూచించారు అని తెలిపారు.

## ఘనంగా విజయోత్సవ సభ

### ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు సన్మానం






**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ మెగా డీఎస్సీ 2025లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన నారాయణ డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో విజేతల విజయోత్సవ సభ సోమవారం కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, కోనేటి ఆదిమూలం, మాజీ మంత్రి పరసరత్నం, మాజీ ఎమ్మెల్యే మోహన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం ఉద్యోగాలుతో అండగా నిలిచిందని కొనియాడారు. డీఎస్సీ అంటే ఉమ్మడి జిల్లాలో నారాయణ కోచింగ్ సెంటర్ గుర్తుకు వచ్చేలా ఫలితా లు సాధించడం అభినందనీయమన్నారు. సాధారణ అభ్యర్థులు సైతం ఉద్యోగాలు సాధించడం నారాయణ కోచింగ్ సెంటర్ ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య శాఖ మంత్రి నారా లోకేష్ మొదటి సంతకం డీఎస్సీ నియామక ఫైలు పెట్టి 150 రోజు ల్లో డీఎస్సీ నిర్వహించి నియామక పత్రాలు అందించడం గొప్ప విషయమన్నారు. నారాయణ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ తమ నారాయణ కోచింగ్ సెంటర్ ద్వారా డీఎస్సీలో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంత రం డీఎస్సీలో ఎంపికై అభ్యర్థులను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమరిమ్మ, ఫారెస్ట్ అధికారి సెల్వం, టూరిజం మాజీ డైరెక్టర్ సురేంద్ర రెడ్డి, టిడిపి నేత పులిగొరు మురళికృష్ణ రెడ్డి, బిజెపి నేతలు నవీన్ కుమార్ రెడ్డి, జిల్లి మధుసుధన్, ఆప్‌నేత నగేష్, జనసేన నాయకులు మాధవరావు, నాగార్జునరావు, సింగంశెట్టి సుబ్బ రామయ్య, యూటిఎఫ్ నేతలు ముత్యాలరెడ్డి, నిర్మలదేవి, అధ్యాప కులు నాగేశ్వరరావు, సత్యనంద్, సునందరాజు, దుర్గాప్రసాద్, సతీష్, శివశంకర్, దేవేంద్ర, రాజారెడ్డి, సిద్దిక్, చంద్రశేఖర్, బీసీ నేత జగదీష్, ఉద్యోగులు సాధించిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కడపల్లి ఎస్టి కాలనీలో పౌర హక్కుల దినోత్సవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీ, కడపల్లి ఎస్టి కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఎంపీడీఓ బాలాజి మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవం అంటే జీవితాలను మెరుగుపరిచేందుకు రాజ్యాంగం మరియు చట్టాలు కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం గురించి తెలుసుకునే ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు.?మన దేశం గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలు, రిజర్వేషన్లు, పథకాలు అమలు చేస్తుందని, గిరిజన ప్రాంతానికి వర్తించే చట్టాల గురించి తప్పక తెలుసుకోవాలన్నారు. ప్రతి బిడ్డకు ఉచిత విద్య పొందే హక్కు ఉందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో ఉచిత వైద్యం పొందవచ్చని ఈ హక్కులను వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. తరతరాలుగా అడవిలో వారికి అటవీ హక్కుల చట్టం ప్రకారం భూమిపై హక్కులు కల్పించారని. మీ హక్కుల పత్రాలు (పట్టాలు) పొందడానికి అధికారులను సంప్రదించాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం అనేది గిరిజన గ్రామాల పాలనలో భాగస్వా మ్యాన్ని పెంచుతుందని, గ్రామంలో ఏ అభివృద్ధి పని జరగాలన్నా, గ్రామ సభలో నిర్ణయం తీసుకోవచ్చని గ్రామ సభే అత్యున్నత నిర్ణయాధికారన్నారు.రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాలు పొందడానికి ఎస్టీ కుల ధృవీకరణ పత్రం చాలా ముఖ్యమని చెప్పారు.హక్కులు ఉన్నప్పుడు బాధ్యతలు కూడా ఉంటాయని హక్కుల కోసం మనం పోరాడాలని, చుట్టూ ఉన్నవారి హక్కులను గౌరవించాలన్నారు. హక్కులు ఎక్కడైనా ఉల్లంఘనకు ధైర్యంగా అధికారులను లేదా న్యాయ సహాయ కేంద్రాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి వాటిని అరికట్టడానికి కలిసికట్టుగా పనిచేయాలని, ప్రభుత్వం కల్పించే పథకాలు, రుణాల గురించి తెలుసుకొని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందడానికి, పిల్లల భవిష్యత్తు బంగారుమయం కావడానికి, పౌర హక్కులపై అవగాహన పెంచు కుని, వాటిని ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హనుమంతు, మండల వ్యవసాయ అధికారి, ఏపీఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్,విఆర్వో, పంచాయతీ సెక్రెటరీ, ఏఎన్ఎం, ఎన్ఆర్ఈ జీఎస్ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు వంట కార్మికులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

**నగరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు కలెక్టర్ కార్యాలయం దగ్గర మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎఐటియుసి



ఆధ్వర్యంలో జిల్లా నాయకురాలు రమాదేవి రేష్మా అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య జిల్లా అధ్యక్షులు నాగరాజు పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులు స్కూల్ పిల్లలకు వంట చేసి పెడుతూ కనీసం రోజుకు వంద రూపాయలు వేతనంతో వాళ్ల కుటుంబాలు ఏ విధంగా పోషించాల న్నారు. నిత్యావసర ధరలో రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ విద్యార్థు లకు ఇచ్చేటువంటి మెస్‌చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు తమిళనాడు కర్ణాటకలో జీతాలు పెంచినప్పటికీ మన ఆంధ్ర రాష్ట్రం లో మాత్రం మధ్యాహ్నం భోజనం కార్మికులను పట్టించుకోవడం ప్రభుత్వం మానివేసింది మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు వారికి ఉద్యోగ భద్రత కానీ వేతనాలు పెంచడం కానీ గుర్తింపు కార్డులు ఇవ్వడం గానీ కనీసం గ్రాజువిటీ కూడా అమలు చేయకపోవడం బాధాకరమైన విషయం. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్నం భోజనం కార్మికు లకు వేతనాలు పెంచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటానికి సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన ఇంటర్ విద్యార్థులకు జనవరి నుంచి భోజనాలు సప్లై చేస్తున్నప్పటికీ వారికి ప్రత్యేకించి వంట గదులు గాని రూములు గాని ఏర్పాటు చేయకుండా హైస్కూల్ నుంచి సప్లై చేయడం జరుగుతుంది కానీ జనవరి నుంచి ఇంతవరకు వారి బిల్లులు కూడా చెల్లించలేదు. కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకుల రామాదేవిస్కూల్ ఆయమ్మల జిల్లా కార్యదర్శి జయకుమారీ గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవింద్ స్వామి, మహిళాసంఘం కార్యదర్శి విజయ్‌గౌరి ఏఐటీయూసీ నాయ కులు రఘు లత మోహన్ బాలాజీ మధ్యాహ్నం భోజనం పథకం మండల నాయకులు జయలక్ష్మి రేష్మ, పరిమళ రాజేశ్వరి కోమల లక్ష్మిలత కుప్పమ్మ. సెల్వి మంజుల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



## సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు పరమసముద్రం గ్రామానికి చెందిన వెంకటేష్ కుమారుడు ఐదో తారీఖున పరమ సముద్రం చెరువులో చనిపోయినాడు వారి కుటుంబానికి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం ఆర్థిక సహాయంను టీడీపీ నాయకులు అందజేశారు.ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జ్ పి.ఎస్.మునిరత్నం, మున్సిపాలిటీ పార్టీ ప్రెసిడెంట్ కాణిపాకం వెంకటేష్, కడ అడ్వైజర్ రాజ్ కుమార్ చెక్కును అందించారు. కొత్త పేట ఇంచార్జ్ అప్పు(ముకేష్),శంకర్, కో యూనిట్ ఇంచార్జ్ మురుగేష్, ఎనిమిదో వార్డ్ పార్టీ ప్రెసిడెంట్ తిమ్మరాజు, గణపతి పరంసముద్రం గౌడ్ ఆర్మీ మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డి.కి ఘన సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్:** రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఎస్, (ఓ ఎస్ డి ) మధుసూదన్ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుగుపరాయానంలో వారి స్వస్థలం మదనపల్లికి వెళుతుండగా మార్గమధ్యంలోని పలమనేరు ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్, శ్రీ వివేకానంద జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్, జి. శ్రీనివాసన్ నాయుడు, భార్య ప్రేమ లత, కుమారుడు జి.ఎస్. నీరజ్ ప్రసాద్ నాయుడు వారి ఆహ్వానం మేరకు వారి కళాశాలకు రావడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను జి శ్రీనివాస నాయుడు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం గంగవరం మండలంలో ఉన్న కీలపట్ల లో వెలసి ఉండు శ్రీ కోనేటిరాయస్వామి దర్శించుకోవడం జరిగింది.



## మల్లాలమ్మ దేవి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రత్యేక పూజలు

**పలమనేరు మేజర్ న్యూస్:** లిక్కర్ స్కాం కేసులో అక్రమంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయించి 69రోజులు అక్రమ నిర్బంధంతో వేధించి సోమవారం ఏసీబీ కోర్టు మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసిన శుభసందర్భంగా గంగవరం మండలంలోని మేలుమాయి క్రాస్ వద్ద గల మలాలమ్మ దేవి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ, పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. భక్తులతో కలిసి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆ దుర్గామాతని ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగేలా చూడాలని, అన్ని విఘ్నాలను తొలగించి తలపెట్టిన కార్యాలు విజయవంతం అయ్యేలా ఆశీస్సులు అందించాలని కోరుకున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప,రెడ్డమ్మ కృష్ణమూర్తి, చంద్ర, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.







## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్‌సీడ్ సెల్‌ను ఏర్పాటుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** ప్రజల యొక్క ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని వాటిని ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందజేయుచున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు సోమవారం స్థానిక కలెక్టరేట్లోనే ప్రత్యేక సమావేశ మందిరంలో స్టార్ ఎన్ సి డి అమలు అవుతున్న విధానంపై ప్రాజెక్ట్ బృందం మరియు జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కంట్రోల్ ప్రోగ్రామ్ అంటువ్యాధి లేని జీవనశైలి వ్యాధులు దేశ ప్రజారోగ్య వ్యవస్థకు అనారోగ్యం, మరణాలు మరియు ఆర్థిక భారం రెండింటిలోనూ భారీ ముప్పును కలిగిస్తున్నాయి. తెలిపారువయస్సు మరియు ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా జనాభాలోని అన్ని వర్గాలలో అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు శారీరక వ్యాయామం లేకపోవడం జీవనశైలి వ్యాధుల పెరుగుదలకు దోహదపడ్డాయి, 30 మరియు 70 సంవత్సరాల మధ్య వయస్సు గల ఉత్పాదక వయస్సు గలవారిలో మొత్తం మరణాలలో 52 శాతం ఉన్నదని గణాంకాలు చెబుతున్నాయని వివరించారు, చాతి నొప్పి , గుండె నొప్పి ,డయాబెటి, టిబి వ్యాధులు ప్రజలు బారిన పడుతున్నారని తెలిపారు.ప్రతి క్యాడర్ కి సరైన శిక్షణ ఇవ్వడం, ఎన్ సి డి కేసెస్ రెఫెరల్, ఫాలో అప్ చేయడం, సరైన డేటా ఎంట్రీ చేయడం, ఎన్ సి డి క్లినిక్స్ అన్ని హాస్పిటల్లో ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం అందుకు అనుగుణంగా జిల్లా వైద్య శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ టీం తో కలిసి పనిచేయడానికి త్వరలో ప్రణాళికలు చేపడతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

## 1వ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి

### - అదనపు కమిషనర్ (+ూ) నోడల్ అధికారి కె. నాగేంద్ర

**తిరుపతి బ్యూరో ,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాల భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నెలరోజుల పాటు "సూపర్ సిక్స్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" 1వ వారోత్సవ కార్యక్రమాలువిజయవంతంగా
నిర్వహించాలని అదనపు కమిషనర్ (GST) నోడల్ అధికారి కె. నాగేంద్ర తెలిపారు. నెల రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాలు జిల్లా కోఆర్డినేటర్, జీఎస్టీ ఛాంపియన్‌షిప్ శుభం బన్సాల్ ( J C ), జిల్లా మానిటరింగ్ అధికారి జె.వి.ఎం. శర్మ, ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , తహశీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సమన్వయంతో క్రింది కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జి.ఎస్.టి. 2.0 పై జిల్లా వ్యాప్తంగా **సోమవారం జరిగిన కార్యక్రమాల వివరాలు:**
జీఎస్టీ పన్ను తగ్గింపుపై అవగాహన కార్యక్రమాలు
కార్వేటినగరం, పుత్తూరు , సత్యవేడు, రేణిగుంట సచివాలయం-1 , 5 కార్యాలయాల్లో రేణిగుంట,గూడూరు టవర్ క్లాక్ సెంటర్, నాయుడు పేట నియోజకవర్గంలోని దర్గా రోడ్ వద్ద అవగాహన శిబిరాలు నిర్వహించారు.

**జీఎస్టీ 2.0 సూపర్ సిక్స్ అవగాహన కార్యక్రమాలు**
శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధి, తిరుపతి, పాకాల, చంద్రగిరి, నారాయణవనం, టాడా, రెణిగుంట పట్టణ గ్రామీణ సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులతో కలిసి నిర్వహించడం జరిగింది.

**దుకాణాల తనిఖీలు ఫ్లెక్సీ బోర్డుల ప్రదర్శన**
తిరుపతి, బి.ఎన్. కండ్రిగ, సుల్లూరు పేట, పాకాల, టాడా, రెణిగుంట పట్టణాల్లో వ్యాపార, వాణిజ్య సంస్థలను సందర్శించి, ధర తగ్గింపు వస్తువులపై ఫ్లెక్సీ బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించాలనీ సూచించారు. నోడల్ అధికారి కె. నాగేంద్ర (GST), అదనపు కమిషనర్, గూడూరు అసిస్టెంట్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓ, ఎంపీడీవో, స్టీపీస్, డీఎల్ఎస్, పత్రికా ప్రతినిధులతో కలిసి గూడూరు పట్టణంలో ప్రజా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్టీ రేట్లు తగ్గిన వస్తువులను వివరించి ప్రజలకు అందే ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, మెప్మా మహిళా సంఘాలతో మరో ర్యాలీ నిర్వహించి, గృహాల వారీగా అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు మహిళా సంఘాలకు ప్రత్యేక వివరణ ఇచ్చారు.



## జడ్పీటీసీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు అయినా సందర్భంగా రొంపిచెర్ల మండలం జడ్పిటిసి రెడ్డీశ్వర్ రెడ్డి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని, శ్రీశ్రీశ్రీ దుర్గా అమ్మవారిని కుటుంబ సమేతంగా వచ్చి మాజీ మంత్రి పుంగునూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి వారి కుటుంబానికి మంచి జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సరస్వతీ దేవిగా కనకదుర్గ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వయుజ మాసం శుద్ధ సప్తమిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కనకదుర్గ అమ్మవారు శ్రీ మహా సరస్వతిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేదం దక్షిణ కాళికాదేవి ఆలయంలో అమ్మవారు, పానగల్లులో వెలసిన పొన్నాలమ్మ, బహదూర్ పేట నల్లగంగమ్మ, బీపీ అగ్రహారం చిన్న గంగమ్మ, పెద్ద గంగమ్మ, భాస్కరపేట శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఏడు గంగమ్మల ఆలయంలో వెలసిన అమ్మవారు శ్రీ మహాగౌరీగా కనిపించారు. కనకాచలంపై వెలసిన కనకదుర్గ అమ్మవారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో బొమ్మలకొలువులో అమ్మవారికి, ముత్యాలమ్మ గుడి వీధిలో వెలసిన ముత్యాలమ్మకు ప్రత్యేక అలంకరణలు చేశారు.







# అరాచకాలకు మూల్యం చెల్లించాల్సిందే : మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**అధికారపార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్య కిలివేటి సంజీవయ్య హెచ్చరిక**

**కార్యకర్తలకు అండగా నిలబడేందుకే 'డిజిటల్ బుక్'**

**వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు, దాడులు చేస్తే డిజిటల్ బుక్ లో నమోదు చేయాలి**

**శాసనసభలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనం**

**సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్**

**డిజిటల్ బుక్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అధికారం ఉంది కదా అని అధికారపార్టీ నాయకులు, కార్యకర్తలు అరాచకాలకు పాల్పడుతు న్నారు. దీనికి అధికారులు వత్తాసు పలుకుతు న్నారు. ప్రతి ఒక్కరు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకునేందుకు సిద్దంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య హెచ్చరించారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని వైకాపా పార్టీ కార్యాలయంలో సోమవారం డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను పార్టీ ముఖ్య నాయకు లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పార్టీ తరఫున డిజిటల్ బుక్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కూటమి పాలనలో అన్యాయానికి గురైన కార్యక ర్తలు ధైర్యంగా క్యూఆర్ కోడ్ ఐవీ ఆఎస్ కాల్స్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇందుకోసమే మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ కొత్త వ్యవస్థ తీసుకువచ్చారన్నారు. దీన్ని జిల్లాల్లో, నియోజకవర్గంలో, అన్ని మండలాలు, గ్రామాల్లో రిలీజ్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. ఇప్పటికే పార్టీ సానుభూతి పరులు, కార్యక ర్తలకు తీవ్ర అన్యాయం జరిగిందని, వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకో వడంతో పాటు బాధితులకు తగిన న్యాయం చేస్తా మన్నారు. డిజిటల్ బుక్ టీడీపీ నేతల రెడ్ బుక్ మాదిరి పెట్టుకున్నామని చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమ న్నారు. పార్టీ సానుభూతి పరులతో పాటు సామన్యుల సైతం ఎవరికి ఎక్కడ ఏ అన్యాయం జరిగినా సులువుగా సమాచారం తెలుసుకునేందుకే ఈ డిజిటల్ బుక్ పెట్టా మని స్పష్టం చేశారు. మూడున్నరేళ్లలో వచ్చేది కచ్చితంగా వైఎ స్సార్సీపీ ప్రభుత్వమేనని చెప్పారు. ఇప్పటికే కూటమి సర్కారుపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఈవిషయం తెలిసి అసెంబ్లీలో కూటమి ప్రజాప్ర తినిధులు, అధికారులు కంగారు పడుతున్నారన్నారు. కూటమి సర్కారు దగా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపైనా పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా నిలిచేందుకు, భరోసా కల్పించేం దుకు వైఎస్ఆర్సిపి ఒక డిజిటల్ బుక్ ను ఏర్పాటు చేసింది. అన్యాయానికి గురైన కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అధినేత జగన్ ప్రవేశపెట్టిన యాప్ లోకి వెళ్లి డిజిటల్ బుక్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,మున్సిపల్ చైర్మన్ కటకం దీపికా, మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకటకృష్ణ రెడ్డి,ఎంపీపీ కురు గొండ ధనలక్ష్మి, వైకాపా సీనియర్ నాయకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా రెడ్డి, నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, ఓట్టురు కిషోర్ యాదవ్, ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, కందుకూరు జడ్పీటిసి ప్రిస్కిల్ల ,పిండుకూరు పుల్లరెడ్డి, ముని స్వామి నాయుడు, బి.మల్లికార్జున్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి, రావూల్ రెడ్డి, భవాని శంకర్ రెడ్డి, వాకాటి సుధాకర్ రెడ్డి, పిండు కూరు మధు సూధన్ రెడ్డి, పేట చంద్ర రెడ్డి, చదలవాడ కూమార్,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడుగా ముని కృష్ణారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన విభాగం అధ్యక్షుడిగా నియా మకమైన ఎం.మునికృష్ణా రెడ్డి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాసమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అందరితో కలిసి పోరాటాలు చేసి ప్రజలు పక్షాన నిలుస్తా మని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పగడాల రాజు, సిరాజ్ భాష,ఉత్తరాజి శరవణ, లక్ష్మీపతి,సురా సురేష్, పెరుమాల్ చౌదరి, గణేష్,బావాజీ, మున్నారాయల్, కుమార్, ఢిల్లీ బాబు, సాగర్, వెంకీ, కొట్టే శరవణ, జూమ్లేష, కామి వెంకటేశ్వర్లు, గిరి, సి.ఆర్.టి ప్రసాద్, ముద్దమూడి రవి, చెంచయ్య నాయుడు, చుక్కల కిరణ్,రాజా, నాగరాజు, మురళి పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు అంటే లెక్క లేదా... యూరియా ఏమైందమ్మా...?

### ఎంపీపీ అసహనం..



**యదమరి, మేజర్‌న్యూస్:** ప్రజల చేత ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు అంటే యాదమరి మండల అధికారులకు లెక్క లేకుండా పోయిందంటూ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు కొంత మంది అధికారులపై అసహనం వ్యక్తం చేశా రు. ప్రభుత్వం మారిన ప్పటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజా ప్రతి నిధులకు ఎవరికి తెలప డం లేదంటూ అధికారు లపై ఆసనం వ్యక్తం చేశారు. యాదమరి మండలానికి 300 బస్తాలు యూరియా వస్తే యూరియా ఏమైందంటూ అగ్రికల్చర్ అధికారిని నిలదీశారు. తాసిల్దార్ పార్థసారథి జోక్యం చేసుకొని రైతులు అందించిన వివరాలు అందించాలన్నారు. కాశి రాళ్ల ఎంపీటీసీ దుర్వాసులు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా గాంధీ పురం గ్రామానికి తాగునీరు బోరుకు విద్యుత్ సౌకర్యం పనులు చేపట్టాలని జిల్లా పరిషత్ నిధుల నుండి మూడు లక్షలు చెల్లించి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టలేదని నిలదీశారు. కసిరాల సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇంచార్జ్ ఉండడంతో సచివాలయంకు సక్రమంగా రావడం లేదని, దసరా పల్లి సచివాలయంలో సిబ్బంది కొరత ఉందని పరిష్కరించాలని అధికారుల దృష్టికి సర్పంచులు తీసుకెళ్లారు. ఉపాధి హామీలో చేపట్టిన గోకులం షెడ్ల బిల్లులు ఎప్పుడు వస్తాయంటూ ఏపీవోను నిలదీశారు. ఏపీ ఓ సంధ్యారాణి మాట్లాడుతూ గోకులం షెడ్‌లో పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదలైన వెంటనే వారి ఖాతాలకు జమవుతాయని తెలిపారు. ఉపాధి జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్క శ్రామికులు తప్పనిసరిగా ఈకే వేసి చేసుకోవాలని ఎవరైతే ఉపాధి పనులు చేస్తారు వారి మాత్రమే బిల్లులు చెల్లింపు జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ భూములు కలిగిన రైతులకు వారికి కావలసిన పనులు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి

**జీఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి మేలు**

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు నగర పాలక సంస్థ, ఐవోసీఎల్ రిటైల్ అవుట్ లెట్‌కు భూమి పూజ**



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో, కేంద్రంలోని కూటమి ప్రభుత్వాలు మహిళా పక్షపాతులని, మహిళల సంక్షేమం కోసం



అహర్నిశలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు కొంగారెడ్డిపల్లి కూరగాయల మార్కెట్ వద్ద చిత్తూరు నగర పాలక సంస్థ, ఐవోసీఎల్ రిటైల్ అవుట్ లెట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరపాలక సంస్థ, ఐవోసీఎల్ పెట్రోల్ బంక్ నిర్మాణం ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుందన్నారు. ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆదాయం పెంచుకోవా లన్నారు. జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రతి మధ్యతరగతి కుటుంబానికి ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుంద న్నారు. కూటమి ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. చిత్తూరుకు త్వరలో యూనివర్సిటీ ప్రకటన వస్తుందని.. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో హామీ ఇచ్చారన్నారు. చిత్తూరును అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ ఐవోసీఎల్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం రావడంతో పాటు.. ప్రజలకు నాణ్యమైన పెట్రోలు, డీజిల్ అందుతోందన్నారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ చిత్తూరు నగరంలో రూ.15 కోట్లతో సిమెంట్ రోడ్లు కాలువలు నిర్మించినట్లు చెప్పారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్లు రాజేష్ కుమార్ రెడ్డి, ఆర్.చంద్రశేఖర్, రమేష్ నాయుడు ఐవోసీఎల్ డివిజినల్ రీటైల్ సేల్స్ హెడ్ జయంత్ కుమార్ రమాకాంత్, డీజీఎం(ఆర్ఎం) ఈ.మురళీధర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే గాంధీ, ఏసీపీ నాగేంద్ర, ఎంహెచ్వో డా. లోకేష్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

**జీఎస్టీ 2.0 కరపత్రాలు ఆవిష్కరణ...** కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 "సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్" అవగాహన కరపత్రాలను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఇతర ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ సంస్కరణల అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరిగిందన్నారు.

## వినాయక సాగర్‌లో మెగా ఉచిత గుండె పరీక్షల శిబిరం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా స్థానిక వినాయక సాగర్ నందు పాస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి, వినాయక సాగర్ వాకర్స్ క్లబ్,లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉచిత శిబిరంలో సుమారు 280 మంది లబ్దిదారులు పాల్గొని ఈసీజీ, 2డి ఎకో,లిపిడ్ ప్రొఫైల్,ఆర్బిఎస్, వైటల్స్ వంటి పరీక్షలతో పాటు నిపుణులైన హృదయ వైద్యుల ద్వారా ప్రత్యేక సంప్రదింపులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఏపీ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, డిఎంహెచ్ఓ డాక్టర్ బాలక్రిష్ణ నాయక్,జనసేన నాయ కుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ హాజరయ్యి ఈ మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హృదయ సంబంధిత వ్యాధుల పైన ప్రజల్లో అవగాహన పెంపొందించడం సమాజ ఆరోగ్యానికి చాలా అవసరమని, ఇలాంటి శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యసంస్థల పాత్ర కీలకమని ఈ శిబిరం ద్వారా ప్రజలకు ఉచిత సేవలందించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కలసి పనిచేస్తే హృదయ వ్యాధులు నియంత్రణ సాధ్యమని డిఎంహెచ్వో తెలియజేశారు. ఆరోగ్యం పై ప్రజలు శ్రద్ధ చూపించాలని ఇలాంటి శిబిరాలను తరచుగా నిర్వహించాలని ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కోరారు.కార్యక్రమంలో ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రతినిధులు సిఓఓ డాక్టర్ శ్రీధర్ ముని, మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ సునంద కుమార్ రెడ్డి,డాక్టర్ ఎస్వి.ప్రసాద్, డాక్టర్ ప్రతిమ, డాక్టర్ పాలెం సుమంత్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ కాషా, వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై సకాలంలో ప్రభుత్వ యంత్రాంగం పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు అన్ని సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానం గా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యల పై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో పాటు ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరి ంచి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. అనంతరం సూపర్ జీఎస్టీ, సూపెర్ సేవింగ్స్ అనే గోడ పత్రికలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డి.ఆర్.ఓ, డిఎల్డిఓ, గ్రామ సచివాలయ, వార్డ్ సచివాలయ కోఆర్డినేటర్ తదితర అధికారులతో కలిసి ఆవిష్కరిస్తూ జిఎస్టి తగ్గుదల పై గ్రామ సచివాలయ వార్డు సచివాలయ స్థాయిలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి మారుమూల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు గడప గడపకు వెళ్లి జిఎస్టి తగ్గుదలపై వారికి అర్థమయ్యే విధంగా అవగాహనా కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.



**శాఖల వారీగా అర్జీల వివరాలు**

రెవెన్యూ -172, పౌర సరఫరాల శాఖ -11, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -08, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -08, పోలీసు శాఖ -16, నేషనల్ హై వే -1, విద్యుత్ శాఖ -5, ఏపిఎస్ ఆర్ టి సి -2, ఎంప్లాయ్మెంట్ -1, గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం -9, హౌసింగ్ -1, ఎం. జి. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.-1, పబ్లిక్ హెల్త్ -2, భూగర్భ గనుల శాఖ-1, పంచాయతీ రాజ్ -28, వాటర్ రిసోర్సెస్ -1, రిజిస్ట్రేషన్ స్టాంప్స్-4, తుడ-2, ఫ్యామిలీ వెల్ఫేర్ -1, బి.సి వెల్ఫర్ -1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -1, రోడ్స్ %డ% బిల్డింగ్స్ -1, ఇరిగేషన్ -3, ఐసిడిఎస్ -1, సోషల్ వెల్ఫేర్ -1, డిఆర్డిఏ-1 వెరసి మొత్తం 283 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## ప్రజల్లోకి సూపర్ జీఎస్టీ .. సూపర్ సేవింగ్స్.. కార్యక్రమాలు

### వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ రెడ్డి

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ రెడ్డి, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ లు పిలుపునిచ్చారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమంపై ఆర్పీలు, సీవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ.. నూతన జీఎస్టీ శ్లాబులు, సేవింగ్స్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమాల కోసం వార్డు స్థాయిలో ప్రత్యేక షెడ్యూల్ రూపొందించినట్లు చెప్పారు. అవగాహన కార్యక్రమాలను వార్డు కార్యదర్శులు, ఆర్పీలు, సీవోలు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలన్నారు. కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాణిజ్య పనులు శాఖ డిప్యూటీ కమిషనర్ పరదేశి నాయుడు, అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇన్చార్జి సీఎంఎం గణేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించండి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని ప్రత్యేక సమావేశ మందిరంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే పోస్టర్లు జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త జీఎస్టీతో వివిధ పంటల వారీగా సూక్ష్మ సేద్యం సాగు చేయు రైతులకు కలుగు ప్రయోజనాలు ఉద్యానవన శాఖ అధికారులు వివరించాలని తెలిపారు. అక్టోబర్, 19 వరకు జిల్లాలో "సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్" పేరుతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కి అధికారులను ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారుప్రజలు నిత్యం వినియోగించే నిత్యావసర సరుకులపై ఏ మేరకు జీఎస్టీ తగ్గింపుతో ఏ మేరకు లబ్ధి కలుగుతుందోనని ప్రతీ ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. నాలుగు వారాల పాటు ప్రతీ వారం ఒక థీమ్ తీసుకుని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి ఆటోనగర్ స్థలాల రిజిస్ట్రేషన్లపై

# 22A నిషేధం ఎత్తివేత

## జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆటోనగర్ స్థలాల రిజిస్ట్రేషన్లపై అమల్లో ఉన్న 22A నిషేధాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఎత్తివేస్తూ సోమ వారం ఆదేశాలు జారీ చేశారు. దీని వల్ల ఆటోనగర్ యజమానులకు దీర్ఘకాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (APIIC) 1997లో 18.25 ఎకరాల్లో 338 స్థలాలు అభివృద్ధి చేసి వీటిలో 337 స్థలాలు ఆటోమొబైల్ యూనిట్లకు కేటాయించబడ్డాయని, 29.09.2025 నాటికి ఒక్క స్థలం కూడా ఖాళీగా లేదు అని తెలిపారు. 20.10.2018 నుంచి తిరుపతి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్కరంపల్లె గ్రామం సర్వే నం.74/7 మంగళం గ్రామం సర్వే నం.95/2 నిషేధిత జాబితాలో ఉన్నాయని పేర్కొంటూ రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని, రెవెన్యూ సదస్సుల్లో అనేకమంది చేసిన విజ్ఞప్తులను పరిశీలించి, సమీక్ష అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీని ద్వారా అనేక పుర ప్రజలకు అనేక ప్రయోజనాలు వస్తాయని తెలిపారు.



# సభ్యసమాజం తలదించుకునేలా బాలకృష్ణ వ్యాఖ్యలు

## నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి

- శాసనసభలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనం
- మాజీ కేంద్ర మంత్రి చిరంజీవిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాలకృష్ణ అహంభావానికి నిదర్శనం
- మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ని ఉద్దేశించి అమర్యాదకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- రానున్న ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారు
- వైఎస్ జగన్ గురించి మాట్లాడే నైతిక హక్కు బాలకృష్ణకు లేదు
- బాలకృష్ణ అసెంబ్లిలో వ్యవహరించిన తీరుపై ఉమ్మడి రాష్ట్రల ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

**నాయుడుపేట, మేజర్ న్యూస్** ప్రజలకు మేలు చేసేలా చట్టసభల్లో శాసనాలు చేయాల్సిన చోట ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని, ఆయనలో అహంకారా నికి నిదర్శనమని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ఎమ్మెల్యే బాలకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూఅదేశ ముఖ్య మంత్రిగా పని చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై శాసనసభలో చేసిన అనుచిత వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు వన్నె తెచ్చి, రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మవిభూషణ్ అవార్డు స్వీకరించిన, మాజీ కేంద్ర మంత్రి చిరంజీవిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాలకృష్ణ అహంభావానికి నిదర్శనమని అన్నారు. ఈ విషయంపై చిరంజీవి వెంటనే స్పందించడం హర్షణీయమని ఆమె పేర్కొన్నారు. సభలో ఎమ్మెల్యే బాలకృష్ణ మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఉద్దేశించి అమర్యాదకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ జగన్ గురించి మాట్లాడే నైతిక హక్కు బాలకృష్ణకు లేదన్నారు. చిరంజీవి, చంద్రబాబుతో విభేదాలుంటే వారితోనే బాలకృష్ణ తేల్చుకోవాలే తప్ప నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదని అన్నారు. అసెంబ్లీలో సభ్యసమాజం తలదించుకునేలా ఆయన మాట్లాడటం తగదని అన్నారు. ఇలా సభా మర్యాదలు పాటించకుండా మాట్లాడి ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలని అనుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. సభలో ఎమ్మెల్యే బాలకృష్ణ తీరు చూశాక ఆయనకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయాలేమో అనిపించేలా ఉందని అన్నారు. బాలకృష్ణ సొంత ఇంట్లో కాల్పులు జరిపి మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్న సంగతి తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ తెలుసునన్నారు. మాజీ సీఎం జగన్ గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

